


నల్లగొండ
వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు

# ముస్తాబు

**శివుడు లింగాకారంగా ఉద్భవించిన రోజు**
**అభిషేకాలు, జాగరణ, ఉపవాస దీక్షలకు ప్రాధాన్యత**

**నడిగూడెం, ప్రభాతవార్త : శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.**

మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలను ముస్తాబు చేశారు. శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించేందుకు ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. శైవ క్షేత్రాలన్ని శివనామస్మరణతో మారుమోగనున్నాయి. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో బహుళ చతుర్ధశి రోజు పర్వదినాన్ని జరుపుకుంటారు. శివారాధన లింగరూపంలో చేస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని భక్తుల నమ్మకం. ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొంటారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భజనలతో శివనామంతో మారుమోగుతుంది. లింగాష్టకం, శివపంచాక్షరి జపిస్తారు. శివుడు అభిషేక ప్రియుడు కావడంతో రుద్రాభిషేకాలు కూడా చేస్తారు. రోజంతా పరమేశ్వరుడిని ప్రార్థించి రాత్రి జాగారం చేస్తారు. శివుడు తాండవం చేసిన రోజుగా చెబుతారు. శివుని నక్షత్రం ఆరుద్ర.

2లో...






2 లో..

## ఆటోమేటిక్ స్టాటర్ల తొలగింపునకు..

# ఆదేశాలు

**రంగంలోకి దిగనున్న విద్యుత్ శాఖ అధికారులు**
**ప్రత్యేక్ష ఆందోళనకు సిద్ధమవుతున్న అన్నదాతలు**
**నీళ్లు లేక నోళ్లు తెరుస్తున్న పచ్చని పంటలు**

**గుండాల ప్రభాతవార్త : ఒకవైపు అప్రకటిత విద్యుత్ కోతలు.. మరోవైపు భూగర్భజలాల అడుగంటి పోతున్న తరుణంలో విద్యుత్ శాఖ నుంచి ఆటోమేటిక స్టాటర్లను తొలగించాలంటూ రాత్రికి రాత్రే క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే వేళాపాళ లేకుండా జరుగుతున్న విద్యుత్ కోతలతో వ్యవసాయ బావుల వద్ద జాగారాలు ఉండి పంట పొలాలను కాపాడుకుంటున్న కర్షకులపై మరో పిడుగుపాటు లాగా ఆటోమేటిక్ స్టాటర్లు తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో పెట్టిన నారు ముళ్లు చిరు పొట్ట దశలోనే బీటలు వారి ఎండి పోతున్నాయి. ఈ పరిస్థితిని గట్టెక్కించుకోవడానికి కోసం రైతులు పంటలకు వరుసతల్లు పెడుతూ కాపాడుకుంటున్నారు.**



2లో...

## అన్నదాతలకు అండగా పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త**
**భూమి దున్ని...విత్తనాలు వేస్తూ...పంట పండిస్తూ యవ్వనంలో వ్యవసాయానికి ధారపోసిన అన్నదాతలు వృద్ధాప్యంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి ఆసరా కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది. వారికి ప్రతి నెలా రూ. 3 వేలు ఫింఛన్ అందేలా పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. అయితే దీనిపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించక పోవడంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.**

సొంత భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం తీసుకువచ్చింది. రైతులు పొదుపు చేసుకోకపోవడంతో వృద్దాప్యంలో జీవనాధారం కోల్పోతున్నారనే మాట వాస్తవం. 60 ఏళ్లు నిండిన వారందరికీ స్థిరమైన ఆదాయం అందించేందుకు స్వచ్ఛంధ కంట్రిబ్యూషన్ పథకాన్ని తీసుకువచ్చింది.

నెలవారీ కంట్రిబ్యూషన్ రూ. 55 నుండి రూ. 200 వరకు ఉంటుంది. రైతు చెల్లించే సొమ్మకు సమానమైన డబ్బులను కేంద్రం అందిస్తుంది. ఫించన్ చెల్లింపునకు ఎల్ఐసి భాద్యత వహిస్తుంది. సొ ంత భూమి కలిగి ఉండి 18 ఏళ్ల నుండి 40 మధ్య వయస్సు



2లో..

## గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్టు

**284 కేజీల గంజాయి స్వాధీనం**
**పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 55 లక్షలు**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17
ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు పెద్దవూర పోలీసుల విశ్వసనీయ సమాచారంతో ఈ నెల 16న



## లేక్ వ్యూ పార్క్ నిర్వహణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
పోచంపల్లి మండలంలో జాలల్ పూర్ లేక్ వ్యూపార్క్ నిర్వహణ కోసం ఏజెన్సీని నియమించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు. శుక్రవారం ఆయన లేక్ వ్యూ పార్క్ సుందరీకరణ

2లో..

## ఆటోమేటిక్ స్టాటర్ల తొలగింపునకు ఆదేశాలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో 4165 22 విద్యుత్ కనెక్షన్ ఉండగా ఇందులో 11 0 8 1 3 విద్యుత్ కనెక్షన్లను వ్యవసాయ రైతాంగానికి రైతులు ఉపయోగించుకుంటున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మరలపై ఓవర్‌లోడ్‌పై తరచు ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతుండడంతో రోజుల తరబడి రిపేర్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి న పరిస్థితి నెలకొన్నది. ఈ సమస్యను అధిగమించడానికి స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాటుపడుతున్నారు. దీనికి తోడు వాస్తవంగా అనేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు ఏబీ స్విచ్చులు లేక నేరుగా విద్యుత్ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇటువంటి సందర్భంలో వ్యవసాయ పంప్ సెట్ల వద్దగాని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద గాని విద్యుత్ సరఫరాలలో ఎటువంటి సాంకేతిక అంతరాయం ఏర్పడ్డ నేరుగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల్లో ఎల్‌సీ తీసుకోవాల్సి న పరిస్థితి దాపురించింది. ఫలితంగా సబ్ స్టేషన్ నుంచి వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా మరమ్మతులు పనులు చేసే వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో పంట పొలాలు పట్టిన మడే తిరిగి పడుతుండడంతో పచ్చని పంట పొలాలు సాగునీరు లేక నోరు తెరిచి బీటలు వారి ఎండిపోతున్నాయి. ఇటువంటి సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సి న విద్యుత్ ఉన్నతాధికారులు మరో షాకింగ్ ఆదేశాలను జారీ చేస్తూ ఏకంగా వ్యవసాయ పంప్ సెట్లకు బిగించుకున్న ఆటోమేటిక్ స్టార్టలను తక్షణమే తొలగించాలంటూ రాత్రికి రాత్రే క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల వారిగా బృందాలుగా విడిపోయి ఆటోమేటిక్ స్టార్టలను తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ కోతలతో అన్నదాతలు రైతన్న రోజంతా వ్యవసాయం పంపుసెట్ల వద్ద కంటిమీద కునుకు పాటు లేకుండా జాగారాలు ఉండి పంట పొలాలకు సాగునీరు పెట్టుకోక తప్పని ఆయోమయపరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు మరో మారు పునర్ ఆలోచన చేసి అప్రకటిత విద్యుత్ కోతలను తొలగించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోకుండా, ఆటోమేటిక్ స్టార్టల తొలగింపుకు స్థానిక అధికారులు ముందడుగు వేస్తే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకోక తప్పదు. వ్యవసాయ రైతందానికి అప్రకటిత కోతలను తొలగించకుండా ఆటోమేటిక్ స్టాటర్‌లను తొలగించడానికి స్థానిక అధికారులు ముందుకు వస్తే ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు రైతు సంఘాల నాయకులు, అఖిల పక్షాల నేతలు పార్టీల తారతమ్యం లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు.

### ఆటోమేటిక్ స్టాటర్ల జోలికి వస్తే అడ్డుకుంటాం–కొమ్ము చిన్న మల్లయ్య



కంటి మీద కునుకు పాటు లేకుండా చిరు పొట్టదశలో పంటలను కాపాడుకుంటున్న తరుణంలో ఆటోమేటిక్ స్టార్టలను తొలగిస్తే అడ్డుకుని తీరుతామని తురకల షాపురం గ్రామానికి చెందిన రైతు కొమ్ము చిన్న ముల్లయ్య అన్నారు. ఇప్పటికే వేలాపాల లేని విద్యుత్ కోతలతో పచ్చని పంట పొలాలు నీళ్ల లేక ఎండిపోతు న్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### తొలగింపు ఆదేశాలు ఉపసంహరించుకోవాలి –జక్కుల లింగయ్య



ఆటోమేటిక్ స్టార్టలను తొలగించే ఆలోచనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తుర్కల షాపురం గ్రామానికి చెందిన రైతు జక్కుల లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటిపోయి, మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలతో పంపు సెట్ల వద్ద పస్తులుండి పంట పొలాలకు నీళ్ళు పెట్టుకుంటున్నామన్నారు.

## కిసాన్ మాన్ ధన్ యోజనతో ప్రయోజనం

కలిగి ఉండాలి. ఐదెకరాల వరకు భూమి కలిగియున్న రైతులు మాత్రమే అర్హులు.

### నమోదు చేసుకోండిలా....

కామన్ సర్వీస్ సెంటర్ లేదా పీఎం కిసాన్ నోడల్ అధికారి ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, పాస్ పుస్తకం, వ్యవసాయ భూమి యాజమాన్య పత్రాలు తప్పనిసరి.

### పీఎం కిసాన్ మాన్ ధన్ కార్డు వెంటనే జారీ చేస్తారు.

ఒక్కసారి ప్రీమియం చెల్లించడం మొదలు పెడితే 40 ఏళ్ల నిండే వరకు కట్టాల్సి ఉంటుంది. 60 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఆగాలి. 60 ఏళ్ల నుండి ప్రతి నెలా రూ. 3 వేల చొప్పున ప్రీమియం చెల్లిస్తారు. ఫించన్ పొందుతున్న సమయంలో రైతు మరణిస్తే నామినీకి రూ. 1500 చొప్పున చెల్లిస్తారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై నిర్లక్ష్యం: మైళ్ల నర్సింహా, బిజెపి నియోజకవర్గ కన్వీనర్



నిరుపేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక భీమా, పెన్షన్ వంటి పథకాలు అమలు చేస్తుంది. సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వలన క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా ఉండే కిసాన్ మాన్ ధన్ యోజన పథకంపై అవగాహన కల్పించాలి. అర్హులైన వారికి సంబంధిత అధికారులు భాద్యత తీసుకోవాలి.

### రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి



పీఎం కిసాన్ మాన్ ధన్ యోజనపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాము. వయస్సు ఆధారంగా ప్రీమియం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. రైతులను వృద్దాప్యంలో ఆదుకోవడానికి పథకం ఎంతగానో ఉపకరిస్తుంది. ఎలాంటి సందేహాలున్నా తమను సంప్రదించాలి.

## మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)

శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భకు_్తలు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుంటారు. నేపాల్‌లోని పశుపతి ఆలయం, మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని ఆలయం, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం ఆలయాల్లో అదే విధం గా కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో శైవ క్షేత్రాలు శివనా మస్మరణతో మారుమోగనున్నాయి. భక్తుల తాకిడి కూడా తీవ్రంగా ఉంటుం ది. బ్రహ్మ, విష్ణు ఆదిగా గల దేవతలు శివుడిని దూపదీపాలతో పూజిం చారు. మెచ్చిన శివుడు అక్కడి వారితో ఈ తిధి శివరాత్రి పర్వదినంగా ప్రసిద్ధి చెందుతుందని, ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్దలతో లింగ రూపంగా అర్పిస్తారో వారికి మహా ఫలం కలుగుతుందని చెబుతాడు. తాను అగ్ని లింగరూపంగా ఆవిర్భవించిన ప్రదేశం అరుణాచలంగా ప్రసిద్ధి చెందుతుందని శివుడు పేర్కొంటాడు. పంచాక్షరి మంత్రం, మహా మృత్యుంజయ మంత్రం పటిస్తే మోక్షం కలుగుతుంది. ఎన్నో పేర్లతో శివు డిని పిలుస్తారు. భక్తులను తొందరగా కరుణించి వారిని ఆదుకునే దైవంగా శివుడు ప్రసిద్ధి చెందడంతో భోళా శంకరుడిగా పిలుస్తారు. అమృతం కోసం దేవతలు, రాక్షసులు క్షీరసాగర మధనం చేశారు. అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని వదిలేసి ముల్లోకాలను దహించేసే ప్రమాదం ఉండడంతో శివుడిని ప్రార్థించడంతో లోక రక్షణకై శివుడే హాలా హలాన్ని గొంతులో ఉంచుకుంటాడు. దీంతో శివుడి కంఠం నీలిరంగులోకి మారింది. అందుకే నీలకంఠుడిగా పేరొందాడు శివుడు. కంఠంలోని తాపాన్ని తగ్గించుకునేందుకు గంగను సైతం నెత్తిన పెట్టుకున్నాడు. హాలా హల తాపం ఇబ్బంది పెడుతుండడంతో భక్తులు నిత్యం శివలింగానికి అభి షేకాలు చేస్తూ మహా శివరాత్రి రోజు జాగరణ పాటిస్తారు. ఏడాది పొడవునా పూజలు చేయని వారు సైతం మహా శివరాత్రి రోజు శివుడిని ప్రార్థిస్తే శివ సన్నిధి పొందినట్లు శివపురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి. అంతే కాకుండా మహా శివరాత్రి ప్రాధాన్యత గురించి శివ పురాణాల్లో పలు కథలు ఉన్నాయి. ఇప్పటికీ భక్తులు వాటిని పఠిస్తూ మహా శివరాత్రి ప్రాముఖ్యతను తెలుసుకుని కఠోర నియమాలు పాటిస్తూ పరమేశ్వరుడి కృపకు పాత్రులవుతున్నారు.

## తేక్ వ్యూ పార్క్ నిర్వహణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా పాయింట్‌లో ఉన్న గౌతమ బుద్ధ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన పోచంపల్లికి పర్యాటకులు వస్తున్నందున పార్క్‌ను ప్రారంభించేందుకు పూర్తి హంగులతో సిద్ధం చేయాలని, పార్క్ నిర్వహణ కోసం ఏజెన్సీని నియమించాలని మండల అభివృద్ధి అధికారి ఎ.బాలశంకర్‌ను ఆదేశించారు. సందర్శకుల కోసం టాయ్లెట్స్, పిల్లలు ఆడుకోవడానికి ఆటల పరికరాలు, జంతువుల బొమ్మలు, పెద్ద వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్‌యాదవ్, ఎండిఓ బాలాశంకర్, సర్పంచ్ రజిత మల్లారెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న అంతరాష్ట్ర నిందితుడు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)

సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మాచర్ల నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేయగా 142 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. 284 కెజిల గంజాయి ప్యాకెట్లను అక్రమ రవాణా చేస్తున్న తమిళనాడు రాష్టానికి చెందిన శక్తితనిగైరాజను అదుపులోకి తీసుకుని విచారించగా నర్సీపట్నంలో తనకు పరిచయమున్న వీరబాబు, కృష్ణల వద్ద నుండి ఒక్కొక్కటి రెండు కిలోల తూకం 142 గంజాయి ప్యాకెట్‌లను తక్కువ ధరకు తీసుకుని తమ రాష్టం నందు ఎక్కువ ధరకు అమ్మాలనే ఉద్దేశ్యంతో కారులో రాజమ ండ్రి నుండి తమిళనాడు వెళ్లే క్రమంలో బోలపల్లి టోల్‌ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ పోలీసులకు అడ్డుకునేందుకు ప్రయత్నించగా టోల్‌గేట్‌ను ఢీకొట్టి దాటుకుని తన వాహనాన్ని దారి మళ్లించి మాచర్ల మీదుగా నాగార్జునసాగర్‌లోకి ప్రవేశించాడు. అప్రమత్తమైన నాగార్జునసాగర్ పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారని, చివరకు 20 నిమిషాలు వెంబడించి పెద్దవూర వద్ద పట్టుకుని కారు, గంజాయి ప్యాకెట్లు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేధించిన మిర్యాలగూడ డిఎస్పీ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగరాజు, ఎస్ఐ పరమేష్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌బాబు, సిబ్బంది కిషన్, మట్టయ్యలను శుక్రవారం ఎస్పీ అపూర్వరావు అభినందించారు.

## కాకతీయుల కళా వైభవం నాగుల పహాడ్ శివాలయాలు

**శతాబ్దాలు గడిచినా చెక్కు చెదరని శిల్పకళ**

**కోరిక కోరికలను సంవత్సరం లోపే తీర్చే త్రికూటేశ్వరులు**

**శివరాత్రి జాతరకు ఆలయాలు ముస్తాబు**

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కాకతీయుల కళా వైభవానికి పత్రీకగా నాగులపహాడ్ శివాలయాలు నిలుస్తున్నాయి. శిల్పకళా విశిష్టతతో నిర్మితమైన ఈ ఆలయాలు మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ఉన్నాయి. ఈ ఆలయాలు రాజధానికి 140 హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై గల సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణంలో చిత్రకౌశలం, శిల్పకళా నైపుణ్యం ఓ మహా అద్భుతం. ఈ కాకతీయ శిల్పకళా చాతుర్యం ఇన్నేళ్లు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమి తానందాన్ని కలిస్తుంది. రామాయణ, మహా భారత, ఘట్టాలు, నాట్య శాస్త్రమంతా మూర్తి భవించినట్లుగా, స్థంబాలమీదా, కప్పుల మీదా, కనబడుతుంది. నల్లారాతి నాట్య కత్తెల వలే ఆ విగ్రహాల సొమ్ముల అలంకరణాలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలూ





శిల్పకారుల్నే సమ్మో హితుల్ని చేస్తున్నాయి.

### కళా వైభవానికి సజీవ సాక్ష్యం జంట ఆలయాలు:

కాకతీయుల నాటి కళా వైభావానికి నాగుల పహాడ్ దేవాలయాలు సజీవ సాక్ష్యం, నామేశ్వర, ఐతేశ్వర, కాటేశ్వర నామాలతో త్రికూటేశ్వర ఆల యంతో పాటు దేశంలోనే అతి తక్కువగా ఉన్న వీరభద్ర స్వామి ఆలయాలు జంటగా నాగు లపహాడ్ గ్రామంలో మూసి నది ఒడ్డున నిర్మించబడ్డాయి.

### శివరాత్రికి ముస్తాబు:

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాకతీయుల నాటి దేవాలయాలైన పిల్లలమర్రి, పానగల్ చాయా సోమేశ్వర ఆలయాలకు దీటుగా మూసీ నది ఒడ్డున నిర్మితమైన నాగులపహమాడ్ త్రికూటేశ్వర శివాలయాలకు భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు పూర్తియ్యాయి. విద్యుత్ దీప కాంతులతో దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.

### ఉత్సవాలు ప్రారంభం:

మహాశివరాత్రి రోజున ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం 1:30 గంటలకు భక్తులు స్వహ స్తాలతో అభిషేకాలు, మధ్యాహ్నం గ్రామవీదిలలో పల్లకి సేవ, రాత్రి లింగోద్భన కాలంలో రాత్రి 11: 56 గంటలకు కళ్యాణం, బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం. గురువారం రథోత్సవం, స్వామి వారి ఊరేగింపు అనంతరం ఉత్సవాలు ముగియనున్నాయి.

### కనవిందు చేయనున్న క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు:

మహాశివరాత్రి సందర్భంగా ప్రతీ ఏటా ఈ ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు జరిగే జాతరలో జరిగే క్రీడా సాంస్కృతిక పోటీలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ, ఉమ్మడి నల్గొండ స్థాయిలో కబడ్డీ, కోలాటం, నాటికలు వంటి పోటీలను నిర్వహకులు ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కబడ్డీ, కోలాటం వంటి క్రీడలను 18వ తారీఖు నుండి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## భారతీయ వైవిధ్యతను చాటిచెప్పిన పినాకిల్ విద్యార్థులు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*



భారతదేశంలోని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విభిన్న సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా నేరేడుచర్లలోని పినాకిల్ విద్యార్థులు ప్రదర్శిన ఆకట్టుకుంది. స్థానిక మున్సిపాలిటీపరిధిలోని ఎ-1 ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మేరా భారత్ మహాన్ గ్రాండ్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ వైవిధ్యతను, భవిష్యత్ తరాలు అందుకోవలసిన ఆవశ్యకత గురించి, మానవత్వాన్ని ప్రదర్శించడమే అసలైన దేశభక్తిఅని తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలు, గతం కాలం నాటి జ్ఞాపకాలను, పాఠశాలలను నెమరు వేసుకునే విధంగా కుటుంబ వ్యవస్థ, పిల్లలలో సత్ప్రవర్తన, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే విధంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అ నంతరం గ్రాండ్ పేరెంట్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల చైర్మన్ షేక్ మదార్ కృతజ్ఞతలు తెలిపారు.

## షర్మిళతో వైఎస్ పథకాలు పునరుద్ధరణ

### - వైఎస్ఆర్‌టిపి హుజూర్‌నగర్ ఇంచార్జ్ జిల్లేపల్లి


*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*



రానున్న ఎన్నికలలో వైఎస్.షర్మిళమ్మ ముఖ్యమంత్రి అయితే దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తారని వైఎస్ఆర్ తెలంగాణ ఇంచార్జ్ జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో జరిగిన మండలపార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ చేపట్టిన ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, పక్కా గృహనిర్మాణాలు, మహిళల రుణమాఫీ ప్రజలందరికీ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్.షర్మిలతో ప్రజల ఇబ్బ ందు లు తొలగి పోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముందట పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఊరేగింపు నిర్వహిం చారు. అనంతరం పలువురు పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో సర్పంచ్ షేక్ సలీమారంజాన్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గండు సైదులు ఆధ్వర్యంలో శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణు గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి కెసిఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ,గువ్వల అయోధ్య, ఎరగాని రామస్వామి, షేక్ అలీ, డ్రైవర్ రాములు, గువ్వల వీరయ్య, కాసాని గోపాలం, ఎరగాని వెంకన్న, బుద్ది మట్టయ్య, ఆవుల వెంకటయ్య, గుండు చినసైదులు, పార్ధసబోయిన మల్లయ్య, గూడెపు బ్రహ్మ, తుమ్మల మట్టపల్లి, సురభి కుషేల్, పోదిల సైదులు, బత్తిని నాగరాజు, కాంపాటి అశోక్, వట్టెపు మధు, కాంపాటి శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలు

*నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను నేరేడుచర్ల మండలం సోమప్ప దేవాలయం ఆవరణలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం , జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, సోమప్ప చైర్మన్‌రాచకొండ శ్రీనివాసరావు, పల్లెపంగు నాగరాజు, నందిపాటి హిందుజ, ఎల్లబోయిన లింగయ్య, అనంతు శ్రీనివాస్‌గౌడ్, బుడిగె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





**దిర్శించర్లలో ..**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను దిర్శించర్ల గ్రామంలో మండలపరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోదండరామాలయంలో, రామ లింగేశ్వరాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ చేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మాగంటి మాధవి సైదులు, బిఆర్ఎస్ నాయకులు కె.సైదులు, మిడతపల్లి శ్రీను, కర్ల నాగిరెడ్డి, పంగ నాగరాజు, వాసికర్ల నర్సయ్య, ఎంపిపి సైదులు, పార్ధనబోయిన నాగరాజు, పత్తేపురం వెంకటేశ్వర్లు,అంజమ్మ, శాఖమూరి శ్రీకాంత్, కర్లం పాండయ్య, ఆకుల జగతయ్య, పెదపంగు ఏలీషా, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిపట్ల గౌరవం పెంపొందించేటట్లు విద్యార్థులు వారి పాత్రలను నిర్వహించారని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండేటటువంటి సాదక బాధకాలను, నైపుణ్యాలను విద్యార్థులు స్వయంగా నేరుగా చూస్తున్నారని, భవిష్యత్‌లో అదేవృత్తిలో కాకుండా ఇంకా అనేక పై స్థాయిలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు నేహశ్రీ, సిద్ధార్థ, శ్రీలక్ష్మి, నవ్య, కళ్యాణ్‌రెడ్డిలు వివిధ శాఖాపరమైన వృత్తిలో నైపుణ్యం కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తాతారాజ్ శ్రీనివాస్,లోకసాని శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, అమరబోయిన ఉపేందర్, ఆరె వసంతరావు, అన్వేష్, శేషగిరి, వెంకటేశ్వర్లు, రవీంద్రరెడ్డి, అశోక్‌కుమార్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, శేఖర్, మున్నీబేగం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కెసిఆర్ 69వ జన్మదిన వేడుకలను మండలంలోని పిట్టంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకులను పిట్టంపల్లిలో సర్పంచ్ ఈసం బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు ప్రభాకర్‌రెడ్డి, సుంకెనపల్లిలో సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మధనాచారిలు ఆ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నిండు నూరేళ్ల జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మెట్టు కిరణ్‌యాదవ్, నాయకులు తుమ్మల నాగరాజురెడ్డి, కొమిరెల్లి మోహన్‌రెడ్డి, మెట్టు వెంకటేష్, సింగిరెడ్డి గోపిరెడ్డి, మెట్టు నరేష్, అంబాల నర్సింహ. యాకారి నరేందర్, బల్గూరి సైదులు, యాకారి మత్స్యగిరి, యాకారి అమరేందర్, బద్రి శ్రవణ్, భీమిడి మహేందర్, యాదయ్య, ధనుంజయ, లింగస్వామి, రమేష్, విష్ణు, మల్లేష్, సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మారిన పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులకు సంబంధించిన అధికారక ఫోన్ నెంబర్లు మార్పు చేశారు. నార్కెట్‌పల్లి సర్కిల్ సిఐ, ఎస్ఐ, చిట్యాల ఎస్ఐలకు చెందిన పోలీస్ అధికారులకు సంబంధించిన గతంలో వారి వద్ద ఉన్న అధికారక నెంబర్లు ఇక పనిచేయవు. ఈ విషయాన్ని నార్కెట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ గమనించాలి. నేటి నుండి కొత్త అధికారక ఫోన్ నెంబర్లలో పోలీసు అధికారులు అందుబాటులో ఉండనున్నారు. నార్కెట్‌పల్లి సర్కిల్ సిఐ 87126 70173, నార్కెట్‌పల్లి ఎస్ఐ 87126 70174, చిట్యాల ఎస్ఐ 87126 70175 నెంబర్లలో అందుబాటులో ఉంటారు.

## ఎంపీ కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు దాడికి యత్నించడం హేయమైన చర్య

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

శాలిగౌరారం మండలం ఇటుకలపహాడ్ గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై గ్రామ రహదారి గురించి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నాయకులు ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించడాన్ని మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ నాయ కులకు ఇది మంచి పద్ధతి కాదని, కాంగ్రెస్ శ్రేణులు ఇలా చేయాల నుకుంటే బిఆర్ఎస్ నాయకులు ఒక్కరు కూడా గ్రామాల్లోకి రాలేరని ఆయన హెచ్చరించారు. అను నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. నిజాలు మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటివి ఇప్పటికైనా మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయగా పలువురు విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు కె. ఉదయ బహుమతులను అందజేశారు.


**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION: HYDERABAD**

**Case No.1482/MSEFC/2020**

Dispute Between:

**M/s. Ravi Firetech Safety Engineers Pvt Ltd.,** 11-12-31, Plot No.9, IT. Colony, R.K.Puram, Kothapet, Hyderabad.

**...CLAIMANT**

Vs

**M/s. DivyaSai Cottons,** Sy.No.548/a2, Yarugandlapally (V), Marrigudem (M), Nalgonda (D), Telangana-508001.

**...RESPONDENT**

**NOTICE**

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 25.02.2023 at 11.30 AM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

**//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//**

# బిజెపి ప్రజాగోస యాత్ర

డిండి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణలో తొమ్మిదేండ్ల కల్వకుంట్ల పాలనలో ఆ కుటుంబం లక్షల కోట్ల దోపిడీ చేసి ప్రజలను గోస పెడుతు న్నారని బిజెపి రాష్ట్ర నాయకులు, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు. డిండి మండల కేంద్రంలో బిజెపి చేపట్టిన ప్రజా గోస కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆచారి మాట్లాడుతూ కేంద్రంలో ఇదే 9 ఏండ్లలో పాలనలో నరేంద్ర మోదీ మహిళ కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్స్ అందించారని, బాలింతలకు కిట్లు అందించారని, రైతుల కోసం ఏటా 6 వేలు అకౌంట్లలో వేస్తున్నారన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులు ఇవ్వడానికి లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారన్నారు. ప్రతిఏటా మద్దతూ ధర పెంచుతూ రైతులకు ఇబ్బందిలేకుండా చూస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ప్రతి మనిషికి 5 లక్షల ఉచిత వైద్యం అందించేందుకు ప్రధాన మంత్రి ఆయూష్ భారత్ పథకం ప్రవేశ పెట్టిన ఈ తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడంలేదన్నారన్నారు. గ్రామాలలోనీ సమస్యలపై వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, మండలపార్టీ అధ్యక్షులు వానం




నరేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్, ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, శక్తి కేంద్ర ఇన్‌చార్జి గాయాల రాఘవ, ఎలకుర్తి జైపాల్, ఎలకుర్తి రమేష్, సిన్కార్ సైదా, అంజియాదవ్, మెళ్ళ సాయికుమార్, శ్రీను, భూత్ అధ్యక్షులు సాయి గౌడ్, అమృత్, శేషారెడ్డి, అంజి, రామకృష్ణ. సందీప్, శ్రీశైలం, అర్జున్, రాకేష్ పాల్గొన్నారు.

# అశ్రునయాల మధ్య ముగిసిన మల్కాపురం ప్రమాద మృతల అంత్యక్రియలు

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రూ.10, క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారం

## కాంగ్రెస్ నేత చల్లమల్ల రూ.లక్ష చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయాలు అందజేత

చౌటుప్పల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త





చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులోని గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్కులో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన మహిళా కూలీలు అయిన డాకోజు నాగలక్ష్మి(28), వరకాంతం అనసూయ(55) చిలువేరు ధనలక్ష్మి(35), దేవరపల్లి శిరీష(30)ల అంత్యక్రియలు శుక్రవారం గ్రామస్తులు, కుటుంబ సభ్యుల అశ్రునయాల మధ్య ముగిశాయి. మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వారి నివాసాలను సందర్శించి మృతుల కుటుంబాలను పరమార్శించారు. తనవంతు సహాయంగా ఆ కుటుంబాలకు తలో రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పన ఆర్థిక సహాయం ప్రకటించారు. మృతుల కుటంబాలకు అండగా ఉంటూ వారికి వైద్య, ఆరోగ్యం పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు వరకాంతం జంగారెడ్డి, మహేందర్ తదితరులున్నారు. అదే విధంగా టి.కాంగ్రెస్ నేత చల్లమల్ల కృష్ణారెడ్డి మృతుల కుటుంబాల నివాసాలను సందర్శించి మృతదేహాలపై పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. తనవంతు సహాయంగా మృతి చెందిన కుటుంబాల ఒక్కక్కరికి రూ.లక్ష, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. ఒకే గ్రామానికి చెందిన నలుగురు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలతో, మృతుల కుటుంబ సభ్యులు, ప్రజల అశ్రునయనాలతో అట్టుడికిపోయింది.

# బిఆర్ఎస్‌తో కెసిఆర్‌కు దేశవ్యాప్త ఆదరణ

కట్టంగూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేయడానికి సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరిలు పేర్కొన్నారు. కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలకేంద్రంలో కేక్ కట్ చేసి మొక్కలను నాటారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగు లకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చెనగోని సతీష్, అయితగోని నారాయణ, సుంకం ాబోయిన వెంకన్న, పులిగిల్ల అంజయ్య, రేణుక, మాజీ ఎంపిపి కొండ లింగస్వామి గౌడ్, మాజీ సర్పంచులు గడుసు శంకర్‌రెడ్డి, గద్దపాటి దానయ్య, పెద్ది యాదగిరి, నాయకులు కేశవులు, కునుకుల ధర్మారెడ్డి, గోదాల వెంకటరెడ్డి పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన సైదులు, ముత్యాల లింగయ్య, ఐతగోని నరసింహ, నిమ్మనగోటి సైదులు, గోశిక అంజన్‌కుమార్, గుండు పరమేష్, మంగదుడ్ల శ్రీనివాస్, బుచ్చాల వెంకన్న, కానుగు శ్రీను, ఐతగోని సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కెతెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిఆర్ఎప్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల సంరద్భంగా ఆయన జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు మల్లగారి శ్రీనివాస్, నారబోయిన మహేష్, ఎండి.అక్బర్, కొంతం లింగయ్య, ఆల్వ మోహన్‌రెడ్డి, సోం రమేష్, అంజయ్య, రవికుమార్, దస్తగిరి తదితరలున్నారు. అదే విధంగా కొండమడుగు బిఆర్ఎస్ ఆద్వర్యంలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిరు. మంగళ్ల మైసమ్మ వద్ద కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించగా కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, ఆల్వ మోహన్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, దేశం శ్రీకాంత్, నాగేంద్రబాబు, చీర ఐలయ్య, రాజమల్లేశం, పెంటయ్య, జంగయ్య, రమేస్, పాండు, అశోక్ తదితరులున్నారు. కొండమడుగులో నిర్వహించిన సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకల్లో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్లు భాగ్య సంజీవరెడ్డి, నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, ఇస్తారి, ఐలయ్య, రమేష్, అంజయ్య, జంగయ్య, లక్ష్మారెడ్డి, మున్నా, ఆంజనేయులు, బాలనర్సింహాలున్నారు. వెంకిర్యాల గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, నాయకులు బచ్చు అశోక్, అండాలు, యాదగిరి, రాజేశ్వరీ, రాకేష్, రాజు, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

డిండి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల గుండ్లపల్లిలో చిన్నారులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించి పలు వురిని ఆకర్షించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యా ర్థులకు వారి ప్రతిభను గుర్తించి బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి సామ్యానాయక్, కాంప్లెక్స్ ఇన్‌చార్జి హెచ్ఎం శివప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం ఎల్.సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ బి.తిరుపతయ్య, వైస్ చైర్మన్ సిహెచ్ లక్ష్మమ్మ, కమిటీ సభ్యులు ఎ.ఆనంద్, రామచంద్రయ్య, టి.శ్రీను, ఉపాధ్యాయులు కె.పరంగి, జి.రామారావు, బి.భద్రావతి, జి.హేమలత, పి.సారిక, టి.ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

డిండి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



డిండి మండలకేంద్రంలో శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధనకు సిఎం కెసిఆర్ అలుపెరుగకుండా పోరాటం చేశారన్నారు. ప్రజల గుండెల్లో సిఎం కెసిఆర్ దేవుడిగా నిలిచాడని కొనియాడారు. ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతిపిత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, నాయకులు గుర్రం రాములు, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎం.ఏ.ఖలీమ్, గుర్రం సురేష్, మేడమోని నిరంజన్, పోలం ఈశ్వర్, ముడావత్ రవి, మాధవ్‌గౌడ్, మల్లెపాకుల జయవర్ధన్, ఎం.డి.బాసిత్, చింతపలిల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అగ్రగామిగా చేసిన సిఎం కెసిఆర్

కట్టంగూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనకు ఉద్యమించి, సాధించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో కెసిఆర్ పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, సర్పంచుల ఫోరం మండలశాఖ అధ్యక్షులు గుర్రం సైదులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమాజంలోని సమస్యలను వెలికితీసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన టియుడబ్ల్యుజెహెచ్ 142 నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జర్నలిస్టుల సంక్షేమానికి రూ. 100 కోట్ల నిధులతో ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో వారి భాగస్వామ్యం




సముచితమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఐజెయు జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకమన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంకా వెంకటరత్నం, ఎంపిపి కవితారెడ్డి, పడిశాల రఘు, అక్కిరాజు సంపత్, జర్నలిస్టులు పాల్గొన్నారు. యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా వంగవీటి శ్రీనివాసరావు, మరికంటి లక్ష్మణ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిల్లంచర్ల హరికిషన్, చలిగంటి దామోదర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**మునగాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

కరెంట్ ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్మారక భవనంలో వీరబోయిన వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు వ్యవసాయానికి కరెంట్ త్రీ ఫేస్ సక్రమంగా రాక రైతులు రాత్రి వేళల్లో బోర్లు, బావుల వద్ద కాపుగాస్తున్నారన్నారు. మోటార్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించడం సరైంది కాదన్నారు. వ్యవసాయ బావులకు 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం పదే పదే చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదని ప్రభుత్వం వెంటనే రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల



వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, ఎస్‌కె సైదా, విజయలక్ష్మి, స్టాలిన్‌రెడ్డి, ఉపేందర్, నాగయ్య, గోపయ్య, పిచ్చయ్య, గోగినేని వెంకటరెడ్డి, అనంతు గురవయ్య, జ్యోతి, వెంకట కోటమ్మ, మంగయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**అనంతగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వసంతాపురం గ్రామపంచాయితీ పరిధిలోని తెల్లబండ తండాలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక చొరవతో మంజూరైన రూ. 4 లక్షలు సిడిపి నిధులతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధిలో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నారని, అభివృద్ధిలో మండలాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అదే విధంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకుంటూ



మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, వసంతాపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో అన్నదానం

**మునగాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# చెస్‌లో తేజ విద్యార్థుల ప్రతిభ

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌లో అండర్ -9 విభాగంలో స్థానిక తేజ టాలెంట్ స్కూల్‌కు చెందిన జె. శర్వాన్, జె. శ్యాముల్‌లు ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించినట్లు స్కూల్ చైర్మన్ జానకిరాములు తెలిపారు. శర్వాన్, శ్యామ్యూల్‌లు ఐదు రౌండ్లలో నాలుగు రౌండ్లు గెలిచి విజేతలుగా నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా వారిని ఆయన అభినందించారు.



# ఘనంగా సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

**అనంతగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ భావిప్రధాని కెసిఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇట్టి సంక్షేమ పథకాలను దేశవ్యాప్తం చేయడానికి బిఆర్ఎస్‌ను స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ కెసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు మారేపల్లి చార్లెస్, బాణోతు శరణ్‌నాయక్, లింగా రాఘవరెడ్డి, విశ్వేశ్వరరావు, హనుమంతు, వెంకటేశ్వరరావు, గుగులోతు శ్రీనివాస్, లక్ష్మాల వెంకటప్పయ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంస్థల నాయకులు, మండల పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బొడ్రాయి బజారులో గాధంశెట్టి రామ సుబ్బయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి వారి మనవడు బచ్చు రాము చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్, కిరాణం వంటి నిత్యావసరాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఈ బజారులో కొనుగోలు చేసేందుకు వస్తున్నందున రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నేటి నుండి వేసవి కాలం పూర్తయ్యే వరకు బాటసారులకు తాగునీరు పంపిణీ చేస్తామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, సాంబశివరావు, ఉప్పలవంచు శ్రీనివాసరావు, అశోక్, వెంపటి రంజిత్, వెంకటరమణ, ఒవి, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరై అసోసియేషన్ అధ్యక్షులు కనిసిడి జయ ప్రకాష్‌తో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. సీఎం కెసిఆర్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ నీలా సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ నవీన్‌రెడ్డి, కీసర వెంకటేశ్వర్లు, ఒరుగంటి బ్రహ్మం, వెంపటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



సంత్ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు సైదానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలాజినగ్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న గిరిజన కళాశాల బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్స వాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మావత్ రాజునాయక్, జిల్లా అధ్యక్షుడు భూక్యా రవినాయక్, హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి, గిరిజన ఆశ్రమ వసతి గృహ సంక్షేమ అధికారిణి వంగపల్లి పద్మ, పంతుల్యానాయక్, యువజన నాయకులు బాలూనాయక్, కోటేష్‌నాయక్, మట్టపల్లి నాయక్, నాగు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగ కేంద్రంలో పండ్లు పంపిణీ

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో కూచిపూడి ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శ ప్రాయమన్నారు. అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్న కెసిఆర్ పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని, జనరంజక పాలన అందించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్య క్రమంలో అంజి, ఉపేందర్, రాము, శ్రీను, జగ్గయ్య, కృష్ణ, ఎల్లయ్య, ప్రభాకర్, మనోహర్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు

*నడిగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*




ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం టిఆర్ఎస్ ఆధ్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ పుట్టా రమేష్ తదితరులు కేక్ కట్ చేశారు. ముఖ్యమ ంత్రి కెసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉ ండాలని కోరుకున్నారు. మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బడేటి చంద్రయ్య, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, కోటిరెడ్డి, అనంతుల ఆంజ నేయులు, నలమాద నారాయణరావు, భోనగిరి ఉపేందర్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పైప్‌లైన్‌తో వృధాగా పోతున్న నీరు

*నడిగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



నిర్వహణలోపంతో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని బృందావనపురం గ్రామంలో గ్రామపంచాయితీకి వెళ్లే రహదారిపై మిషన్ భగీరథ పైపులు దెబ్బతిన్నాయి. దీంతో నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ట్యాంకు నీరు వదిలినప్పుడల్లా ఫోర్స్ కు నీరు బయటకు వచ్చి రోడ్లపై ప్రవహిస్తుండడంతో బురదమయంగా మారుతున్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదని మండల టిడిపి నాయకులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. వీధుల్లో నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. రాత్రి వేళల్లో వీధులన్ని బురదతో ఉండడంతో తెలియని వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్ల మరమ్మత్తులు జరిపించి నీరు వృధా కాకుండా చూడాలని శ్రీనివాస్ కోరారు.

## మెగా రక్తదాన శిబిరం

*నడిగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సాయి మేఘన వెంచర్ ఆవరణలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎంపిటిసి గుండు శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించి మాటా డారు. తల సేమియా వ్యాధి పిల్లలకు రక్తాన్ని డొనేట్ చేస్తున్నట్లు నిర్వా హకులు పేరొ ్కన్నారు. బ్లడ్‌ను సంకల్ప స్వచ్ఛంధ సంస్థ ఖమ్మం వారికి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాది గ్రస్తుల ప్రాణాలను కాపాడాలన్నారు. రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా కూడా మెరుగు పడుతుందన్నారు. స్వచ్ఛంధ సంస్థ సేవలను అభి నందిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల గంగరాజు, ఎలుగూరి నాగరాజు, ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మీర్జా మోసిన్, వీరేష్, కన్నెబోయిన మురళీకృష్ణ, వెంకటేష్, సతీష్, వినయ్, నరేందర్‌రెడ్డి, వీరయ్య, భిక్షం, రామకృష్ణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజెహెచ్ 143 నూతన కార్యవర్గం ఎన్నిక

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన టియుడబ్ల్యుజెహెచ్ 143 నియోజకవర్గ స్థాయి సమావేశంలో నూతన జిల్లా, నియోజకవర్గ కార్యవర్గాలను ఎన్నుకున్నారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా అక్కిరాజు సంపత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తంగెళ్లపల్లి లక్ష్మణ్, కార్యదర్శులుగా వెంకన్న, మాతంగి సురేష్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా వంగవీటి శ్రీనివాస రావు, మరికంటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, కార్య దర్శులుగా కుర్ర రామారావు, మల్లయ్య, ధనమూర్తిలను ఎన్నికయ్యారు. జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా పల్లా రామకృష్ణ, బుర్ర సత్యనారాయణ, కార్యదర్శులుగా కొలిచలం శ్రీనివాస్, చింతలపాటి సురేష్, మందుల రాంబాబు, నియోజక వర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిల్లంచర్ల హరి, చలిగంటి దామోదర్, ఉపాధ్యక్షులుగా పగడాల వాసు, కార్యదర్శిగా నంది పాటి వెంకన్న, నెమ్మాది నవీన్, రాజాలు ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులుగా వెన్నెబోయిన పూర్ణచందర్‌రావు, తోటపల్లి నాగరాజు, కార్యదర్శులుగా షేక్ నజీర్, కుడుముల సైదులు, జిల్లా గౌరవ అధ్యక్షులుగా సోమపంగు గణేష్, ఎన్నికయ్యారు. వీరిని ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వజ్జె వీరయ్య, హరికిషన్‌రావులు అభినందించారు.

## కంటి వెలుగు పథకాన్ని ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ఉపయోగించుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ పథకం దేశానికే ఆదర్శమన్నారు. కంటి చూపుతో భాదపడే వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులను ఉచితంగా అ ందజేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్స వం సందర్భంగా శిబిరానికి వచ్చిన వారికి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, వైద్యాధికారులు లక్ష్మీప్రసన్న, అనిత, ఎంపీవో లింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి ప్రత్యూష, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

పట్టణంలో నూతనంగా పునర్నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కావడంతో ఆలయ అర్చకులు అమ్మవారిని తీరొకక్క పూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తుల సహకారంతో 350 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా పాల్గొన్న యాదా రమేష్, దాతలు, ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాధంశెట్టి శ్రీనివాసరావు, యాదా సుధాకర్, యాదా శ్రీనివాసరావు, ఒరుగంటి కిట్టు, పందిరి సత్యనారాయణ, కనుమర్లపూడి నర్సి ంహరావు, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, సాయి, వెంపటి ప్రసాద్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రంజిత్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

*అనంతగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిపిఎఫ్ బిల్లులు, సరెండర్ బిల్లులు, టిఎస్‌జిఎల్ఐ ఫైనల్ పేమెంట్ బిల్లుల, మెడికల్ బిల్లులు తదితర బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సి లర్ పొనుగోటి కోటయ్య అన్నారు. గత కొన్ని నెలలుగా ఈ బిల్లులు పెండింగ్ లోనే ఉంటున్నాయని, దాదాపు ఆరు నెలలైనా కూడా టిఎస్‌జిఎల్ఐ ఫైన్ బిల్లులు క్లియర్ కావడం లేదన్నారు. అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ కోసం ధరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా మంజూరు కావడం లేదు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని పొనుగోటి కోటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

*నాంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గాంధీజి విద్యాలయంలో శుక్రవారం స్వపరి పాలనా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధి కారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యా యులుగా ఒక్క రోజు పాత్రను సమర్ధ వంతంగా నిర్వహించారు. సామాజిక ఇతివృత్తాలు, సమస్యలను ప్రదర్శన రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి చూపరులను ఆక ట్టుకున్నారు. ఇందులో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యా సంస్థల ఛైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ కర్నాటి నాగరాజు, ఉపసర్పంచ్ షేక్ అస్రాబీ, చాంద్‌పాషా, ప్రిన్సిపాల్ బంధనాధం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనా ్నరు.

## హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న సునీతరావు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమం శుక్రవారం జిల్లా కేంద్రంలో కొనసాగింది. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మాజీ ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దిగ్విజయంగా కొనసాగిందన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆదేశాల మేరకు ఫిబ్రవరి, మార్చి మాసాల్లో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని అందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం పద్మ భాగ్య, మన్మథ, సుజాత, స్వరాజ్యలక్ష్మి, బుజ్జిభాయ్, పద్మ, సుజాత, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు

చండూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలను మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివాసులు, జూలూరు శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ముడిగె ఎర్రన్న యాదవ్, నాయకులు మోగుదాల వెంకన్న, లతీఫ్ పాషా, నాగిళ్ల శంకర్, పున్నా ధర్మేందర్, పున్న సైదులు, దోటి చంద్రశేఖర్, భూతరాజు వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిడివో వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ వారు పదవ తరగతి విద్యా ర్థులకు అందించిన స్టడీ మెటీరియల్‌ను సది ్వనియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఫౌండేషన్ పేరు మీద ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రధానో పాధ్యాయుడు భిక్షమయ్య ఎంపిడివో, పాండురంగారావులను ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి కార్యదర్శి శిరీష, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రఘురామ, రమేష్, యాదయ్య, ఉపాధ్యాయులు సులేమాన్, సుందరయ్య, మంజుశ్రీ, కృష్ణారెడ్డి, సీనయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

మర్రిగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన ఎండి ఇబ్రహీం పాషా అకాల మరణం పట్ల శుక్రవారం టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టం శివ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నాంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర ్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు మాట్లాడుతూ భావిప్రధాని కెసిఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇట్టి సంక్షేమ పథకాలను దేశవ్యాప్తం చేయడానికి బిఆర్ఎస్‌ను స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ కెసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరె యాదయ్య, పచ్చిపాల రామాంజనేయులు, సర్దార్, సర్పంచ్‌లు జిల్లెల్ల యాదమ్మ, సైదులు, అందుగుల కవిత, యాదయ్య, బుషిపాక లీలా ప్రియ నగేష్,



రాపోతు దేవేం ద్ర సత్యనారాయణ, నాయకులు బెల్లి సత్తయ్య, నాయిని శేఖర్‌రెడ్డి, సూదనబోయిన పర్వతాలు, ఎండి సలీం, సంగెపు గణేష్, నాంపల్లి సత్తయ్య, బొల్లంపల్లి సుధీర్, భిక్షం, గంజి సంజీవ, పంగనూరి మల్లిఖార్జున్, పూల చక్రధర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మర్రిగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ మండల కమిటీ మండలంలో ఘనంగా నిర ్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ భావిప్రధాని కెసిఆర్ అని కొనియాడారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలో నాయకులు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇట్టి సంక్షేమ పథకాలను దేశవ్యాప్తం చేయడానికి బిఆర్ఎస్‌ను స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ కెసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అనంతరాజు గౌడ్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేశం గౌడ్, నాయకులు పందుల యాదయ్యగౌడ్, నర్సింహ, పందుల రాములు గౌడ్, బచ్చు రామకృష్ణ, శంకర్‌యాదవ్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలను జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పి. శబరీష్ పర్యవేక్షణలో నిర్వహించారు. మూడవ రోజు శుక్ర వారం నిర్వహించిన పరీక్షలో 1223 మందికి అభ్యర్థులకు గాను 1004 మంది హాజరు కాగా వీరిలో 317 మంది దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 219 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పార దర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినట్లు తెలిపారు. గ్రౌండ్‌లో అభ్య ర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

కనగల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని బుడమర్లపల్లి, ఎవిరెడ్డిగూడెం గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. బుడమర్లపల్లిలో 131 మందికి, ఎవిరెడ్డిగూడెంలో 125 మందికి పరీక్షలు నిర్వహించి వరుసగా 09, 18 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. బుడమర్లపల్లిలో 10, ఎవిరెడ్డిగూడెంలో 05 కళ్లద్దాలను ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. బుడమర్లపల్లిలో 04, ఎవిరెడ్డిగూడెంలో 06 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా తుమ్మల నాగరాజురెడ్డి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



భారత రాష్ట్ర సమితి యువజన విభాగం మండల అధ్యక్షుడిగా మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన తుమ్మల నాగరాజురెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్‌లు శుక్రవారం చిట్యాలలో జరిగిన సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలలో ప్రకటించారు. ఈ సందర్భంగా నాగరాజురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తానన్నారు. క్షేత్ర స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో పార్టీని మరోసారి అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, సర్పంచ్ ఈసం బాబు, నియోజకవర్గ, మండల నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కంటి వెలుగు కేంద్రాల్లో ప్రతి ఒక్కరు ఉచితంగా పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో శుక్రవారం ఆయన వైద్యాధికారి ఉబ్బు నర్సింహతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు శిబిరంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామాల్లోనే క్యాంపులు పెట్టి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి గోలి మల్లేష్, వార్డు సభ్యులు పద్మకళ, సూపర్‌వైజర్లు జయలక్ష్మి, శా ్యమల, ప్రశాంతి, ఎఎన్ఎంలు భాగ్యలక్ష్మి, శ్రీలత, భాస్కర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాజరాజేశ్వరి పీఠం యాగాలు

నాంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

లోక కళ్యాణం కోసం కళ్యాణార్థమై ఆ జగన్మాత ఆశీస్సులతో శ్రీ మోళ్లూరి నవీన్‌శర్మ శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం సాగర్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి దంపతులు నిర్వహిస్తున్న మన్యు రుద్ర సహిత నవచండీ మహాయాగం కార్యక్రమం శుక్రవారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ లోక కళ్యాణార్థమై జరుగుతున్న ఈ యాగాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఇలాంటి యాగాలు చేయడం ఇది వరుసగా మూడవ సంవత్సరమని, ఈ యాగాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, పోగుల వెంకట్‌రెడ్డి, యాదయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



అనారోగ్యంతో స్నేహితుడు ఇటీవల మృతి చెందగా నాలుగు సంవత్సరాల క్రితం అతని భార్య మరణించడంతోవారి ఇద్దరు పిల్లలు అనాథలు కావడంతో గమనించిన 10వ తరగతిలో కలిసి విద్యాభ్యాసం చేసిన మిత్రులు స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని విద్యానగర్‌కు చెందిన దాసోజు రమణాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నాలుగు సంవత్సరాల క్రితం భార్య సరస్వతి మరణించింది. దీంతో వారికి ఉన్న ఇరువురు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి పెద్ద దిక్కులేకుండా అనాథలుగామారి కన్నీరు పెడుతున్న పిల్లలను గమనించి రమణాచారితో కలిసి 10వ తరగతిలో విద్యనభ్యసించిన మిత్రులు స్థానిక శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తలు నోముల మల్లేశం, కొణతం నారాయణరెడ్డి, నూకల సీతారాంరెడ్డిలు రూ.1 లక్ష 20 వేల ఆర్థిక సహాయం అందించి మిత్రుడి కుటుంబానికి అండగాఉంటామని హామీ ఇచ్చి పిల్లలను ఓదార్చారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులను స్థానికులు అభినందించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ప్రజలందరికీ కంటి వెలుగు కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. ఆయన శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 7వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలు కూడా అందిస్తున్నారని, అవసరమైన వారికి ఆపరేషన్ల కోసం పంపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి పున్నా నాగిని, బిఆర్ఎస్ నాయకులు పాశం లూకాస్, మామిడి వెంకన్న, కడమంచి జాన్, చరణ్, సురేష్, నజీర్, వైద్యసిబ్బంది జిఎం.నర్సయ్య, ఏఎన్ఎం మమత, ఆశ వర్కర్లు విజయరాణి, ఆర్‌పి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**- ఎంపిపి పద్మ సైదేశ్వరరావు**

మేళ్ళచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం హరితహారం కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలను నాటారు.గతంలో నాటిన మొక్కలను శుభ్రపరిచి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మట్లాడుతూ అన్ని గ్రామాలలో హరితహారం కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ , శ్రీనివాసరెడ్డి, వీరయ్యతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబంది పాల్గొన్నారు.

# మేళ్ళచెరువు తిరునాళ్లకు శ్రద్ధగా సహకరించాలి

**- ఆర్డీవో వెంకారెడ్డి**

మేళ్ళచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్లను హుజూర్‌నగర్ ఆర్డీవో వెంకారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తిరునాళ్ల జాతర కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు, లక్షలాది మంది భక్తులకుకనీస సౌకర్యాలు కల్పించేందుకు, సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు, అన్ని శాఖల ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థలు శ్రద్ధగా సహకరించాలని కోరారు. స్వయంభు శివ లింగమును దర్శించుకొని అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, గార్లపాటి వాసుదేవరావు, గుజ్జుల కొండారెడ్డి, పలువురు అధికారులున్నారు.







**కన్నుల పండువగా ప్రభోత్సవం..**

జాతర కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మేళ్ళచెరువు గ్రామంలో స్వామివారి 10 ప్రభల గ్రామోత్సవ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శివరాత్రి కార్యక్రమాలలో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అంకురార్పణ, ధ్వజారోహణం, నీరాజనమంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగాలు శాస్త్రోక్తంగా జరిగాయి. జాయింట్ వీల్, రంకుల రాట్నాలు, సర్కస్ కంపెనీలతో ఆలయ ప్రాంగణం అంతా కన్నుల విందుగా కళకళలాడుతుంది. ఈ కార్యక్రమాలలో పందిళ్లపల్లి శంకరరెడ్డి, వజ్రా వెంకటరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, ఇర్ల నారాయణ రెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, కూన్ రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, జాతర కమిటిల సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు జాతర ప్రశాంతంగా జరగాలి

**- సూర్యపేట జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్**

మేళ్ళచెరువు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వర కస్తూరి కళ్యాణ మంటపంలో శుక్రవారం జరిగిన పోలీస్ శిక్షణ సదస్సులో సూర్యపేట జిల్లాఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు పాల్గొనే మేళ్ళచెరువు తిరునాళ్ల జాతర కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులంతా కట్టుదిట్టంగా, బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఐదురోజుల జాతరకు వచ్చే వేలాది వాహనములన్నీ పార్కింగ్ స్థలాల్లోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనములను గ్రామంలోకి, ఆలయం వద్దకు రాకుండా చూసినట్లయితే భక్తులకు అసౌకర్యం జరగకుండా ఉంటుందన్నారు. జాన్‌పహాడ్ ఉర్సు, పెద్దగట్టు జాతరలలో పోలీస్‌శాఖకు మంచిపేరు, గుర్తింపు తెచ్చారని,అదే విధంగా మేళ్ళచెరువు జాతరలో కూడా పోలీస్‌శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. జాతర జాతీయస్థాయి ఎద్దుల పందేలు, రైతు సంబరాలకు లక్షలాది మంది వ్యవసాయదారులు, రైతులువచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రద్ధగా పని చేయాలన్నారు. జాతర



నిర్వహణ గురించి పోలీసులకు సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ సదస్సులో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు నాగదుర్గా ప్రసాద్,ఆంజనేయులు, రామలింగారెడ్డి, శివశంకర్, రాజశేఖర్, రాజేష్, నాగార్జున, సురేష్‌యాదవ్, శ్రీనివాసరావు, గోవిందరావు తోపాటు అనేక మంది భారీ సంఖ్యలో ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా భావి భారత నిర్మాత కెసిఆర్ జన్మదిన సంబరాలు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

భావి భారత నిర్మాత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సంబరాలను శుక్రవారం నేరేడుచర్లలో బిఆర్ఎస్‌పార్టీపట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆస్పత్రులలో రోగులకు బ్రెడ్, పండ్లనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణను నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయి గానిలిచారని కొనియాడారు. భారత భావి పౌరుల హక్కుల కోసం, దేశ భవిష్యత్ కోసం బిఆర్ఎస్



పార్టీగా మరో ఉద్యమానికి ఊపిరి పోస్తున్న కెసిఆర్‌కు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, కౌన్సిలర్ షేక్ బాషా, బిఆర్ఎస్ నాయకులు వల్లంశెట్లరమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, కుంకు శ్రీను, ఇంజమూరి రాములు, ఇంజమూరి సైదులు, రామిరెడ్డి, లూకాస్, సులువ యాదగిరి, కట్ట వెంకటరెడ్డి, జట్టి వెంకన్న, ఎండి.అప్సర్, గంట సైదులు, కాశీనాద్, మారయ్యగౌడ్, ఇంజమూరి రాజేష్, షేక్ ఇస్తియాక్, సైదా, జానీ, ఎల్‌పిసి సైదిరెడ్డి, శ్రీకాంత్, కట్ట కళావతి, నక్క రమాదేవి, కైరున్‌బీ, ఝాన్సీ, వెంకటలక్ష్మి, చింతలచెరువు సైదులు, జాన్, శంకర్, ఇంజమూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి నేరేడుచర్ల శివాలయంలో సర్వం సిద్ధం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం 5 గంటలకు అభిషేకాలు, 8 గంటలకు దివ్యతీర్థం ఊరేగింపు, 9 గంటలకు గణపతిపూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, 11 గంటలకు రుద్రయాగం, రాత్రి 7 గంటలకు భక్తి పాటల ఆర్కెస్ట్రా కార్యక్రమం, రాత్రి 10.30ని.లకు శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, ఈనెల 19న సాయంత్రం 5 గంటల నుండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు కోరారు.



# దేశ్‌కీ నేత కెసిఆర్: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

60 ఏళ్ల హరిగోస నుండి తెలంగాణకు విముక్తి కల్పించి తమ పాలన తామే చేసుకునేలా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భారత రాష్ట్ర సమితి అవిర్భావంతో దేశానికే దార్శనికుడుగా రాజకీయాన్ని మలుపు తిప్పే నాయకుడని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 69వ జన్మదినం సందర్భంగా భారీ కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేసి క్యాంపులో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , నాయకులు నాగార్జునాచారి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, టిఆర్‌ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, చిట్టిబాబు, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఉబ్బపల్లి సోములు, టిఆర్‌ఎస్ అధికారప్రతి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు పలువురు కౌన్సిలర్లు , సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నాయకుల విగ్రహాలను పునః ప్రారంభించాలి

*త్రిపురారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

మండలకేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత తొలి కార్మిక మంత్రి బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను వెంటనే పునః ప్రారంభించాలని బిజెపి మండలశాఖ అధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ గాదె సైదులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ యువమోర్చ మండల అధ్యక్షుడు పొనుగోటి హరీష్ మాట్లాడుతూ జాతీయ నాయకుల విగ్రహాలను తొలగించి మూడేళ్లు అయినప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఎన్ఎస్‌పి క్యాంపులో నిరాదరణకు గురవుతున్నాయన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ప్రజాసంఘాలకు అవకాశం కల్పించాలని, లేకుంటే రెవిన్యూ అధికారులు చొరవ తీసుకొని విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిమోర్చ అధ్యక్ష కార్యదర్శులు మేకల విజయ్‌కుమార్, శ్రీనివాస్, మెరుగు మహేష్, రెమడాల రమేష్, బొసక్క నాగరాజు, హుస్సేన్, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# భూ అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

జనరల్ పవర్‌అఫ్ అటర్ని(జిపిఎ) చేసిన తమ భూమిని అధికార బలంతో కొందరు ప్రజాప్రతినిధులు అక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, వారి నుండి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలంటూ అర్టీఐ కార్యకర్త రుషికేశ్వర్‌రాజు అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపల్ అనుమతులతో చేస్తున్న నిర్మాణాలు అడ్డుకోవడం సరైంది కాదన్నారు. అదే విధంగా ప్రకాష్‌నగర్‌లో తన తండ్రి పేరుతో ఉన్న రెండెకరాల భూమిని అధికార పార్టీ కౌన్సిలర్లు ఇలియాస్, భీమ్లానాయక్‌లు అక్రమంగా అక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని సమీర్‌కుమార్ అన్నారు. స్థానిక సిపిఎం నాయకులు హనుమానాయక్ తన 97 గజాల భూమిని అక్రమణకు ప్రయత్నిస్తున్నట్లు అటో డ్రైవర్ పంతునాయక్ అవేదన వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమైనట్లు తెలిపారు.




# కంటివెలుగు పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: కౌన్సిలర్ స్రవంతిశ్రీనివాస్

*మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

వైద్య అరోగ్యశాఖ అధ్వర్యంలో ప్రభుత్వం అందత్వ నివారణ కొరకు చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాల్లో అర్హులైన వారందరు కంటిపరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, అద్దాలు పొందాలన్నారు. వైద్య పరీక్షల్లో శస్త్ర చికిత్సలు అవసరమైన 25మందికి లయన్స్‌క్లబ్ సహకారంతో స్థానిక ప్రాంతీయ అసుపత్రిలో స్వయంగా వారికి అన్ని సౌకర్యాలు కల్పించి శస్త్ర చికిత్స చేయించి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వార్డులోని ప్రజలందరికి ఎల్లవేళాల సేవలు అందించేందుకు అందుబాటులో ఉంటానని, వార్డు మౌళిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అందిస్తున్న సహకారం మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిద్ధార్థ జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*




మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకలను శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), బిఅర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌ల అధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతీయ అసుపత్రిలో లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో మీల్స్-అన్ వీల్స్ 101 రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్వర్యంలో పేదలకు పండ్లు, అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు యువనేత సిద్ధార్థ మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాధినేని స్రవంతిశ్రీనివాస్, ఇలియాస్‌ఖాన్, జావిద్, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, బిఅర్ఎస్ నాయకులు లక్ష్మినారాయణ, వజ్రం, అయిల వెంకన్న, సత్యం, దినేష్, షోయబ్, సురేష్,

# తెలంగాణ దార్శనికుడు కెసిఅర్

*త్రిపురారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



తెలంగాణ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత,బిఅర్ఎస్ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకలను మండల బిఅర్ఎస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం పార్టీ మండలశాఖ అధ్యక్షులు నరేందర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌క్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల అకాంక్ష నెరవేర్చేందుకు నిధులు, నీళ్లు, నియామకాలే ప్రధాన ఏజెండాలుగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కెసిఅర్ సబ్బండ వర్గాల సంక్షేమం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలిచాయన్నారు. దేశానికి వెన్నెముగా అన్నం పెట్టే అన్నదాత సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రైతులను గర్వంగా తలెత్తుకులా చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అర్ఎస్ఎస్ మండల సమన్వయకర్త అనుముల అనంతరెడ్డి , పార్టీ మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి, ఎఎంసి డైరెక్టర్ దైద రవి, నాయకులు జానయ్య, జంగిలి శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు ఎస్‌కె దస్తగిరి, అవిరెండ్ల సైదులు, సుధాకర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటి చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలి

*మిర్యాలగూడఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరున్న మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ పాలక వర్గాన్ని నియమించడంలో అలసత్వం ప్రదర్శించవద్దంటూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావును దళిత సంఘాల నేతలు ఉబ్బపల్లి మధు అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్‌సి సామాజిక వర్గానికి కేటాయించిన మార్కెట్ చైర్మన్ పదవిని భర్తీ చేయడంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ కెసిఅర్ జన్మదినం సందర్భంగా అయన కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుద్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*

అరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే క్రీడ మైదానం నుంచే ప్రారంభం అవుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుద్యం కలుగుతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో ముఖ్యమంత్రి కేసీఅర్ జన్మదినం సందర్భంగా సీకే యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ నేతృత్వంలో క్రీడల ప్రధాన్యతను గుర్తించి ప్రభత్వం అంచలంచలుగా క్రీడాభివృద్దిని సాధించే లక్ష్యంగా దాదాపు 8వేల గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి పరిచిందన్నారు. గ్రామీణ క్రీడా రంగానికి, క్రీడాకారులు ప్రొత్సాహానికి అత్యధిక ప్రాధన్యత ఇస్తుందన్నారు. అనంతరం క్రికెట్ అడి యువకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కెవీ రామారావు, తిరుమలగిరి జెడ్పీటీసీ సూర్యబాషానాయక్, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్నాయక్, చెన్ను అనురాధసుందర్రెడ్డి, వైఎస్ ఎంపీపీ దిలీప్రెడ్డి, మన్నెం రంజిత్యాదవ్, వద్దిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, రావుల చినబిక్షం, రావుల రాంబాబు, వర్ర వెంకట్రెడ్డి, కొండా రమేష్, సర్పంచ్లు ధర్మారెడ్డి,



కూరాకుల రామయ్య, గోనే నరేందర్రావు, కిరన్, చంద్రకళ, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, రమణారెడ్డి, సంధ్య, రామునాయక్, దశరధనాయక్, శ్రీనివాస్, నడ్డి లింగయ్య, అన్నెపాక శ్రీనివాస్, అల్లి పెద్దిరాజుయాదవ్, అబ్దుల్ హాలీం, రమణరాజు, చల్లా మట్టారెడ్డి, రమావత్ రవినాయక్, మాతాంగి కాశయ్య, అంజాద్ఖాన్, మక్బూల్, జలీల్, కొట్టాల శ్రీను, సీకే యూత్ నిర్వాహాకులు బండి రమేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు పర్చడంలో బీఅర్ఎస్ ప్రభత్వం విఫలం: కుందూరు జైవీర్రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో బీఅర్ఎస్ ప్రభత్వం పూర్తిగా విఫలమైందని కుందూరు జైవీర్రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం హాలియా మున్సిపాలిటీ 6వ వార్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బంగారు తెలంగాణను సీఏం కేసీఅర్ అప్పుల తెలంగాణగా మార్చారని బంగారు తెలంగాణ కావాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈసందర్భంగా చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ను బలపరుద్దాం, చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీని గెలిపిద్దాం అంటూ ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను అవిష్కరించగా మహిళలు జైవీర్రెడ్డికి హారతులు పట్టారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్రెడ్డి, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, పాండునాయక్, రావుల శ్రీనివాస్యాదవ్, జూపల్లి శ్రీనివాస్, నెర్మటి వెంకట్రెడ్డి, కుక్కడాల అంజనేయులు, వర్కాల శ్రీనివాస్రెడ్డి, సర్దార్నాయక్, నామిని సుధాకర్, గడ్డం రమణయ్య, అలుగుల రమణారెడ్డి, కోట నాగిరెడ్డి, హనుమంతరావు, రాజిరెడ్డి, గౌతమ్, కరెడ్ల నర్సింహా, హరి, కూరాకుల శ్రీనివాస్, వేణుగోపాల్రెడ్డి, లింగాల మహేస్, గొంగటి ప్రకాష్రెడ్డి, ఎస్.కె. ఈసు, లింగాకర్, నవీన్, చింటూ, పూల నవీన్, రామునాయక్, బొడ్డు కోటేష్,



శరత్యాదవ్, కూరాకుల బాబు, రహీం, సతీష్రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య ప్రజాప్రతినిధ/లు, నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్ధీవ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*

హాలియా మున్సిపాలిటీకి చెందిన అనుముల మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న రామకృష్ణ గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పార్టీవ దేహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో తక్కెళపల్లి సైదులు, పగడాల నాగరాజుయాదవ్; నకిరేకంటి సైదులు మారం శ్రీనివాస్రెడ్డి, గోవర్ధన్రెడ్డి, తక్కెళ్లపల్లి రవి, కొమ్ము శంకర్, తక్కెళ్లపల్లి మహేస్, వర్షపాక రాము తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు కెసిఆర్: వేముల వీరేశం

*చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కెసిఆర్ కారణజన్ముడని, అలుపెరగని పోరాట యోధుడని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర మ్రన్ పూజర్ల శంభయ్యతో కలిసి కేక్ కట్ చేశారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కెసిఆర్ కీలకపాత్ర పోషించడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిప్రధాతగా ప్రజలకు అండగా ఉంటున్న కెసిఆర్ను దేశ ప్రధానిగా ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు నర్రా మోహన్రెడ్డి, సుంకరి యాదగిరి, ఎద్దులపురి కృష్ణ, బట్టు ఐలేష్, గోలి గణేష్, కొసనం అశోక్, మారం భిక్షంరెడ్డి, బుర్రి రవీందర్రెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, అద్దెల లింగారెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, గోపగోని నర్సింహ, తెలుసూరి సైదులు, నీలకంఠ నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



*చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర వ్రహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భావిప్రధాని కెసిఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇట్టి సంక్షేమ పథకాలను దేశవ్యాప్తం చేయడానికి బిఆర్ఎస్ను స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ కెసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర మ్రన్ జడల ఆదిమల్లయ్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ఆవుల ఐలయ్యయాదవ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశ్వర్లు, సుంకరి యాదగిరి, గుండెబోయిన సైదులు, జిట్ట చంద్రకాంత్, జయారపు శివ, చిత్రగంటి ప్రవీణ్, కోనేటి కృష్ణ, మర్ల రాంరెడ్డి, పోలేపల్లి సత్యనారాయణతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ శాఖల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో కేసీగర్ జన్మదిన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ జన్మదిన వేడుకలను హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఅర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల నడుమ కేక్ను కట్ చేసి ముఖ్యమంత్రి కేసీఅర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, ఎంపీపీ జయమ్మ, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, రవినాయక్, పంగా లక్ష్మణ్, గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్లో స్వరక్షా డే కార్యక్రమం


*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*



ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలో గల కొత్తపల్లి 1,2 అంగన్వాడీ కేంద్రం పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం స్వరక్షా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా గురవుతున్న పిల్లఉ, మహిళలు, అక్రమ రవాణాని అరికట్టడానికి అందరూ కృసి చేయాలన్నారు. అదే విధంగా పిల్లఉ భవిష్యత్ను దృష్టిలో ఉంచుకొని చదువు, పరిశుభ్రత, అహారము, స్వేచ్ఛ తదిర అంశాల మీద అంగన్వాడీ కేంద్రంలోని తల్లులకు, గ్రామ పెద్దలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ రమావేది, ఉపనసర్పంచ్ రామాంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, ఉపాధ్యాయులు శారద, సూర్యకాంతం, విజయలక్ష్మి, మాధవి, సునీత, జ్యోతి, వెంకటేశ్వర్లు, వజ్రమ్మ, గోవిందమ్మ, ఎఎన్ఎమ్ పార్వతి, అశా రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 17:*



అనుముల మండలం శ్రీనాధపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉన్నత అధికారులుగా, ఉపాధ్యాయులు అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతిబాల, కమల, విద్యా కమిటీ చైర్మన్ కూరపాటి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

*నల్లగొండ అర్బన్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్,8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు,అభిమానులు కార్యకర్తలమధ్య ఆయన క్యాంపు ఆఫీస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్త దాన శిభిరం నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రామరాజు యాదవ్ అనేక దానధర్మాలు నిర్వహించారు.స్కూల్ విద్యార్థులకు పేట్లు,గ్లాసులు, 150మంది రజక కుటుంబాలకు కరెంటు ఇస్త్రీ పెట్టెలు,పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్‌కు సెలక్ట్ అయిన 250మందికి షూస్,క్రికెట్ క్రీడాకారులకు,వాలీబాల్ క్రీడాకారులకు కిట్లు అందజేశారు.పలువురు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ వేడుకలకు విచ్చేన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బషీరొద్దిన్, అబిద్, 8వ వార్డు అధ్యక్షులు బుల్లెట్ స్వామి, బిసి సెల్ అధ్యక్షులు ,రజక సంఘం ముఖ్య నాయకులు చిలకరాజు చెన్నయ్య,చిక్కుల రాములు,జంజిరాల శేఖర్,ఆమంచి అంజయ్య,



యాదయ్య, జాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆవుల జానయ్యయాదవ్, శ్రీదర్‌రెడ్డి, రవి,బంగారి యాదవ్, నక్క ఎంకటేశ్,విక్రమ్‌రెడ్డి, సాయి నాథ్ండ్డి,శోక్‌యాదవ్,శంకర్,నాగరాజు యాదవ్, జానిగౌడ్,క్రా ంతియాదవ్, సంతోష్,వెంకట్,కార్యకర్త లు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ప్రాంగణంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

*నల్లగొండ అర్బన్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
లతీఫ్ యా దర్గా ప్రాంగణంలో కోఆప్షన్ మెంబర్ సయ్యద్ జమాల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మైనార్టీలు ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని దర్గాలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్, టిఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఓ వైస్‌షా, మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ సయ్యద్ ఎజాజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జనరల్ టౌన్ సెక్రటరీ ఖలీల్ అహమద్, ఎండి బాబు,ఎండి అలీ, ఎండి




ఉమేర్,ఎండి జహేద్,వాజిద్ ,పాషా, బిఆర్ఎస్ మైనార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

*నల్లగొండ అర్బన్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*
నల్లగొండ పట్టణంలోని తన నివాసం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను కార్యకర్తలు ,అభిమానుల మధ్య కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఆ బగవంతుని దీవెనలతో ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు.ప్రజల ఆకాంక్షను నేరవేర్చి వారి అభ్యున్నతికి పాటుపడుతున్ననాయకుడు అని కొనియాడారు.రానున్న రోజుల్ల దేశం పురోగతి చెందాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్య పాత్ర అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజి ఎంపిపి నారబోయిన భిక్షం యాదవ్ ,టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పోలే వెంకటాద్రి,ముక్కమల వెంకన్నయాదవ్, నారి నరసింహ, పోలోజు వెంకటాచారి, కర్నాటి మల్లేష్, గోనె వాసురావు, సతీష్, అలుగుబెల్లి సైదిరెడ్డి, జిల్లపెల్లి ఇంద్ర, ఆంజనేయులు, కట్ట



శ్రీనివాస్, కంచర్ల శ్రవణ్‌గౌడ్,అరుణ్, మహేష్; సాయి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*
బహిరంగంగా మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని నాగార్జునసాగర్ విజయపురి నార్త్ ఎస్ఐ బి.రాం బాబు హెచ్చరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చాలా వరకు నమోదు చేశామని వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు, ప్రదేశాల గురించి సా ్థనికుల నుంచి సమాచారం సేకరించామన్నారు.



ప్రతి రోజు ఉదయం 11నుంచి రాత్రి 10గంటల వరకు ప్రత్యేక సిబ్బందితో మద్యం బాబులపై నిఘా పెంచామన్నారు. నందికొండ యాత్రికులను, మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకుని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కఠినంగా వ్యహరిస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి, ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు. మద్యం తాగి దొరికితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి, కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన జయవీర్

*పెద్దవూర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*



మండలంలోని పొట్టేవానితండా గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నగూడెంతండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమావత్ బాసు కుమారుడు అనిల్ వివాహ రిసెప్షన్‌కు మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. శుక్రవారం రిసెప్షన్ వేడుకలకు కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, హాలియా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుక సైదిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చీనానాయక్, నాగేశ్వర్‌రావు, చల్లా హన్మంత్‌రెడ్డి, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు నారాయణ, ఎంపిటిసి జ్యోతికృష్ణ, పాల్గొన్నారు.

# నేడు శివపార్వతుల కళ్యాణం

*చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*
స్థానిక శివాలయంలో నేడు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు శివాలయ కమిటీ భాద్యులు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు రుద్రాభిషేకాలు నిర వ్రహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో సాయంత్రం ఏడు గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

# మొక్కలను నాటి సంరక్షించాలి

## మున్సిపల్ కమీషనర్

*నల్లగొండ అర్బన్,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*




ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి.రమణాచారి అన్నారు. హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి వివేకానంద విగ్రహం వద్ద మీడియన్ ప్లాంటేషన్ వద్ద మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలలో మొక్కలకు పాదులు తీసి నీరు పోసి సంరక్షించాలని అన్నారు. అదేవిదంగా కుండీలు, కూలర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలని ఫ్రైడే ని డ్రైడేగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అశోక్‌కుమార్, బి.వెంకన్న, ఎసిపి నాగిరెడ్డి, దిలీప్ బార్గవ్, శంకర్, హరితహారం సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి సాయిని సస్పెండ్ చేయడం సరికాదు

## దళిత కాంగ్రెస్ నాయకులు

*కొండమల్లేపల్లి,17ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



ఎంపిటిసి బెజ్జసాయిని పార్టీ సస్పెండ్ చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నాయకులు అన్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో శుక్రవారం ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్,కొండమల్లేపల్లి మండలాధ్యక్షులు ఐతపాక సుమన్‌లు మాట్లాడుతూ పార్టీకి ఎన్నో విధాల తన సేవలందిస్తూ, పార్టీని ప్రజల్లోకితీసుకెళుతూ ఉన్న దళిత నాయకుడు,దళిత ప్రజాపతి,ఎంపిటిసిల ఫోరం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి,దీలవారిపూర్ ఎంపిటిసి బెజ్జం సాయిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ సస్పెండ్ చేయడం సరికాదన్నారు.బెజ్జం సాయి స్థానికంగా లేకపోయినప్పటికీ ఇలా సస్పెండ్ చేయడం తగదని, కనీసం షోకాజ్ నోటీస్ ఇవ్వకుండా ఏక పక్ష చర్యలతో సస్పండ్ చేశారని ఆరోపించారు.పార్టీకోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనను సస్పెండ్ చేయడం వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. పార్టీకోసం నిరంతంరం కృషిచేస్తున్న ముఖ్య దళిత యువనాయకుడైన బెజ్జం సాయి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని, అతడిని తిరిగి పార్టీలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు వాస్కుల బక్కులు, యేకుల అంబేద్కర్, ఎలిమినేటి అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

అర్వపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్‌లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశం కేసీఆర్ పరిపాలన కోరుకుటుందని, బావి ప్రధాని కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ పంది ఎర్ర నర్సయ్య, సర్పంచులు సునీత రామలింగయ్య, పెరుమాళ్ల పద్మ, వెంకటయ్య, ఎంపీటీసీలు కనుక పద్మ శ్రీనివాస్, నాయకులు బొడ్డు రామలింగయ్య, కాప వెంకటేశ్వరరావు, పంది యుగంధర్, పొట్టపాక



సైదులు, జిల్లా నాయకులు, మండల నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు కేసీఆర్

మద్దిరాల, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా రైతు బంధు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ భారత బావి ప్రధాని కేసీఆర్ అని అన్నారు. దేశం కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కేసీఆర్ ను దేశం మొత్తం ఇలాంటి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంఒల వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఆకుల ఉప్పలయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్గాల రవీందర్‌రావు, జిల్లా టీఆర్ఎస్ నాయకులు కన్నా వీరన్న, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం వాసి ఎల్లంల మన్మోహన్‌కి గోల్డ్ మెడల్

అర్వపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎల్‌బీ నగర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎల్లంల మన్మోహన్ యాదవ్‌లా పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించారు. మధ్యప్రదేశ్ భూపాల్‌లో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లా పరీక్షలు తెలంగాణ తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన సీఐ మన్మోహన్‌కి గోల్డ్ మెడల్ బహూకరించారు. గోల్డ్ మెడల్ సాధించిన ఆయనకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## మతసామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

అర్వపల్లి, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



మతసామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో కాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉపసర్పంచ్ శనగారపు సుశీల సత్తయ్య, కోటమర్తి, శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, ముజవర్ మదార్, దస్తగిరి, ఎస్‌కె రఫీ,

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి జై కొడుతున్న మెయిన్‌రోడ్ వ్యాపారులు

45వ వార్డు కౌన్సిలర్ గండూరి కృపాకర్



సూర్యాపేట, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మెయిన్‌రోడ్‌లోని పూల సెంటర్ సమీపంలో గురువారం మెయిన్ రోడ్ వ్యాపారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆలేరు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం న స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బావి ప్రధాని కేసీఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇట్టి సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేయడానికి బీఆర్ఎస్ ను స్థాపించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరూ కేసీఆర్ పరిపాలన కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, కుండే సంపత్ పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, పల్లె మహేష్, ముదిగొండ శ్రీకాంత్, సీసా మహేశ్వరి, మురహరి సంతోష్, ఎండీ ఫయాజ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు


పెన్‌పహాడ్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల పరిధిలోని అనంతారం క్రాస్ రోడ్డు వద్ద వైనతేయా వ్యాపార సముదాయాల దగ్గర మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటీసీ మామిడి అనిత అంజయ్య కేక్ కట్ చేసి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రధాత, తెలంగాణ జాతీపిత, రైతు బంధావుడు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహానేత ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. దేశ ప్రజలంతా కేసీఆర్, బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అలాంటి మహానీయుడు కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, ఉపాధ్యక్షులు దంతాల వెంకటేశ్వర్లు, కొండ జానకిరాములు, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మీసాల రమణ, దేవయ్య, నాయకులు కొండమీద గోవిందరావు, పొదిలా నాగార్జున, ముదిరెడ్డి రంగారెడ్డి, ఆవుల అంజయ్య, అమృతారెడ్డి, శ్రీదర్‌రెడ్డి, రామినేని కృష్ణయ్య, కీర్తి వెంకట్‌రావు, ఒగ్గు గోపి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు

మద్దిరాల, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):



శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బండా ప్రకాష్ ముదిరాజ్‌ని శాసనమండలి ప్రాంగణంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు బీఎస్ ముదిరాజ్ ఈ సందర్భంగా ముదిరాజుల పలు సమస్యలను డిప్యూటీ చైర్మన్ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన వెంట మద్దిరాల మత్స్య సొసైటి ఉపాధ్యక్షులు కొండ చంద్రయ్య, కార్యదర్శి గంగరబోయిన వీరయ్య, బాషా బోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ముందు చూపుతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల రమణదేవయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మీసాల లింగయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలి

## -ఏసీరెడ్డి రాజశేఖర్‌రెడ్డి




**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి బిజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజేపీ రాష్ట్ర నాయకుడు ఏసి రెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ జానబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిది సంవత్సరాలలో బిఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కాల్ వల్ల జరిగింది ఏమిలేదు అని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెప్పావలసిన సమయం వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అట్టి పథకాలను ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. రాబోయే కాలంలో కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కార్యకర్తలు సైనికులు వలే పనిచేసి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ పార్టీని అత్యధిక మెజారిటీతో గెల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లక్ష్మీ నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి డోంకేనా రాజు గౌడ్, బాలకృష్ణ, ధాన్యబోయిన ప్రవీణ్, గాదె ప్రవీణ్, శేఖర్, మహేష్, కొండల్, అచ్చయ్య, గణేష్, మధు, కృష్ణ, దూప్సింగ్, జగ్గయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వలిగొండ ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పాలన దేశానికే ఆదర్శమని, తెలంగాణ పాలన దేశానికి అవసరమని భారత ప్రధానిగా కేసీఆర్ అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పర్చిన గణుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్‌ను ప్రధానిగా చేయడానికి ప్రతి బీఎస్ఆర్ కార్యకర్త కృసి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పి.జనర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పిటీసీ మొగిళ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, పట్టణా పార్టీ అధ్యక్షులు లింగస్వామి, ఎంపీటీసీలు రమేష్, నర్సింహ, మహిళా విభాగ అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు, సత్యనారాయణ, ప్రభాకర్, శాంతికుమార్, నర్సింహ, పబ్బు, స్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



**వలిగొండ ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సాగుతున్న పాదయాత్ర శుక్రవారం మొగిలి పాక, వెల్వర్తి గ్రామాలకు పాదయాత్ర చేరుకుంది. చేరుకున్న సందర్భంగా తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్నా 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది. ఈ 4 లేబర్ కోడ్‌ల వల్ల గ్రామపంచాయతీ సిబ్బందికి చట్టాలు వర్తించకుండా కుట్ర పడింది అని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అత్యధికులు దళితులు, గిరిజనలు, బలహీన వర్గాలకు చెందిన పేద వర్గాలకు చెందిన వాళ్ళు ఉన్నారు. వారికీ కనీస వేతనం ఇవ్వకుండా వారి శ్రమను ప్రభుత్వం దోచుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు రద్దు చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలని ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం, గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, తునికి మహేష్, వినోద్ కుమార్, సుధాకర్, సీఐటియూ మండల నాయకులు ఆర్ మల్లేశం, ఎస్.రాంచంద్రం, నాగేష్, ఉక్కుర్తి స్వామి, శంకర్, కుమార్, నర్సింహా, ముత్యాలు, ఎల్లమ్మయ్య, యాదయ్య, పుష్ప, హేమలత, ప్రజాసంఘాల నాయకులు, సిరిపంగి స్వామి, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేష్, మొగిపాక గోపాల్, కలుకూరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓల వీడ్కోలు, స్వాగత సమావేశం



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీఓల స్వాగత, వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో తుర్కపల్లిలో ఎంపీఓగా పనిచేసిన శ్రీమాలిని బదిలీపై బొమ్మలరామారం వెళ్ళగా అక్కడ పనిచేసని వెంకటేశ్వర్లు తుర్కపల్లికి రావడంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సూపర్డెంట్ ఇనారెడ్డి, ఎంపీటీసీలు బోరేడ్డి వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, సర్పంచులు పడాల వనతి శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, వెన్ను కూచి రామ్మోహన్‌శర్మ, వంగరిలావణ్య, శారద, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, శైలజ, సుప్రజ, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన

**తుర్కపల్లి, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా మంజూరైన రూ.10లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణంకు శుక్రవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, సర్పంచ్ నాగారంమహేందర్‌లు, కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం సందర్శించి రోజు వారి కార్యాచరణ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, దత్తాయిపల్లి సర్పంచ్ వెన్నకూడి రామ్మోహన్‌శర్మ, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో ఉమాదేవీ, వార్డు సభ్యులు పీఆర్‌ఏఈ తులసీ కృష్ణ, బిఆర్ఎస్ మండల అద్యక్షుడు నరేందర్‌రెడ్డి, మండల నాయకులు శాంగార్ల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ పోగుల

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి కెసీఆర్ దత్తత గ్రామమైన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ప్రైమరీ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలుగుల రజనికుమార్, బొల్లారం రవి, పాల సంఘం చైర్మన్ పలుగుల మల్లేశం, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్‌యాదవ్, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, నాయకులు తలారి శ్రీనివాస్, సింగం వెంకటేశం, చాడ కరుణాకర్‌రెడ్డి, నల్ల శ్రీకాంత్, భాస్కర్‌నాయక్, ఏషాబోయిన రాజయ్య, బోయిన సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జల అవార్డు కేంద్ర పరిశీలన బృంధం తనిఖీ



**వలిగొండ ప్రభాతవార్త:**

జాతీయ జల అవార్డు పనులను తనికీ చేసిన కేంద్ర బృంధం. శుక్రవారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో జాతీయ జల అవార్డు క్రింద చెపట్టిన పనులను కేంద్ర బృంధం సభ్యులు సైంటిస్ట్ జలశక్తి అభియాన్, పి.యాదయ్య, అడిషనల్ డైరెక్టర్ వాటర్ కమీషన్ జి.అనంతసాయిలు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మైక్రో వాటర్ షేడ్, సొరేజీ ప్లాంటు, పారం పాండు, అవెన్యూ ప్లాంటెషన్, బోర్ వెల్ రీచార్జ్, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అదే విధంగా సుంకిశాల, కంచనపల్లి గ్రామాలలో పర్యటించి జాతీయ జల అభియాన్ పనులను పరిశీలించారు. అనంతరం పులిగిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జాతీయ జల అవార్డుకు దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం గ్రామాలకు అవార్డు అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగానే వలిగొండ మండలం నుండి ఆదర్శ గ్రామంగా పులిగిల్ల గ్రామాన్ని స్థానిక అధికారులు ప్రతిపాదన పంపగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన తనిఖీకి రావడం జరిగిందని అన్నారు. ఇక్కడ జరిగిన పనుల ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని, అక్కడ దేశ వ్యాప్త గ్రామాల నివేదికలను పరిశీలించి, అవార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ నాగిరెడ్డి, ఏపీడీ. శామల, ఎంపీడీవో గీతారెడ్డి, ఎపీఓ పరుషరాం, స్థానిక సర్పంచ్ జక్కల వెంకట్‌రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇనాయత్ అలీ, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్**




**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు గొట్టిముక్కుల రమేష్ ఇటీవలే గుండెపోటుతో మరణించాడు. వారి కుటుంబానికి అలాగే మండలంలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన ప్రజా గాయకుడు కందుకూరి మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తడక వెంకటేశం అందజేశారు. ఈకార్యక్రమంలో కీర్తి సంజు, గునిగంటి వెంకటేశం, కె.కుమార్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో దేశంలో మరో చరిత్ర సృష్టిస్తారు - బైరెడ్డి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మహానాయకుడని మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.టీఆర్ఎస్‌కు సారధ్యం వహించి రాష్ట్రాన్ని అభివృద్ధి పధంలో నెంబర్ వన్‌గా ఉంచిన కేసీఆర్ బిఆర్ఎస్‌తో అభివృద్ధి సంక్షమ పధకాల అమలులో దేశంలోనే మరో చరిత్ర సృష్టించడానికి ముందుకు సాగుతున్నారని అన్నారు.తెలంగాణ సాధకునిగా రాష్ట్ర మహానాయకునిగా ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పధకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ఎంతో మన్ననలు పొందుతున్నాయని అన్నారు.రైతే వెన్నెముకగా ఉన్న రాష్ట్రంలో రైతే రాజు కావాలని ఆకాంక్షిస్తూ రైతులకు ప్రోత్సాహకరంగా ఎన్నో పధకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు.అదే విధంగా హరిత హారంతో కాలుష్యాన్ని పారద్రోలడానికి ఎంతో ముందు చేపుతో చేపడుతున్న కార్యక్రమం అని కొనియాడారు.కార్యక్రమంలో ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య,కనుకు అంజయ్య, వ్యవసాయ మార్కెట వైస్ చైర్మన్ కొండూరు శంకర్, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు దోసపాటి విష్ణుమూర్తి, కుమార స్వామి, పసునూరి శ్రీను, బండారు శ్రీనివాసులు, బొబ్బలి దేవేందర్, మాదగోని రమేశ్, సైదులు, బొబ్బలి మల్లేశ్, ఉపేందర్, సత్తిరెడ్డి, రాములు, దోసపాటి ప్రసాద్, రఘు, రాములు, బొబ్బలి శ్రవణ్, నడింపల్లి మహేశ్, నాగరాజు,పుల్లెంల వెంకట్,అన్ని గ్రామాల సర్పంచ్‌లు , ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూమోడల్ స్కూటర్‌ను ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే

**మోత్కూరు ప్రభాతవార్త :**



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీలక్ష్మీమోటార్స్ హీరో షోరూంలో న్యూ మోడల్ ఎక్స్00ఎం 110 సీసీ స్కూటర్‌ను తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. హీరో కంపెనీ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇలాంటి మంచి కంపెనీ ఇచ్చే స్కూటర్‌లను కష్టమర్‌లు కొనుగోలు చేసి సంతృప్తి పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, తీపిరెడ్డి సావిత్రమ్మ, వైస్ చైర్మన్ బొల్లెపెల్లి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్‌లు, పాలక సభ్యులు, హీరో షోరూం ప్రొప్రైటర్ మంగేష్, కష్టమర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ ఆవరణలో మున్సిపల్ కమీషనర్‌చే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు గొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, మున్సిపల్ కమిషనర్‌లు కుమారస్వామి, పురుగుల వెంకన్న, దబ్బేటి విజయ, కో.ఆప్షన్ సభ్యులు, గన్నగాని నర్సింహా, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాట యోధుడు కేసీఆర్

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మహోన్నత వ్యక్తి, ప్రజారంజక నాయకుడు, అలుపెరగని పోరాట యోధుడు కేసీఆర్ అని మాజి మండల పార్టీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య అన్నారు.శుక్రవారం బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన వేడుకలలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు కేక్, మిఠాయిలు పంచి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ప్రజల మన్ననలను పొందుతూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న అలుపెరగని పోరాటయోధుడని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.జనహృదయ నాయకుడిగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవునిగా నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆరాటపడే నాయకుడు కేసీఆర్ అని అన్నారు.కార్యక్రమంలో రేగట్టె రాజశేఖర్ రెడ్డి, సిద్ధగోని స్వామి గౌడ్, బింగి కొండయ్య, జనిగె కనకయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, వేముల సత్తయ్య, ఇడుకుళ్ళ భిక్షమయ్య, గడ్డం పశుపతి,మట్టిపల్లి శ్రీనివాస్, బింగి శివ, మాదాసు నర్సింహ్మా తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా భరోసా యాత్ర

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



భారతయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న బిజెపి భరోసా యాత్ర, గ్రామ గ్రామాన బహిరంగ సభలు ఎంతో ఉత్సాహంగా సాగుతున్నాయి.శుక్రవారం భరోసా యాత్ర నార్కట్‌పల్లి చేరుకున్న సందర్భంగా మండల నాయకులు వారికి హార్దిక స్వాగతం పలికారు.గ్రామాలలో ఉన్న సస్యలపై దృష్టి సారించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడానికి బిజెపి నాయకులు ప్రజల పక్షాన కృషి చేయాలని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాపు ప్రకాశ్ అన్నారు.కార్యక్రమంలో యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకట్ రెడ్డి, నియోజ్గకవర్గ కన్వీనర్ మైలా నరసింహ్మా, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల శేఖర్, బూత్ అధ్యక్షులు అంతటి రవి, పనస ఉపేందర్, భాస్కర్ రావు, సైదులు, ధనుంజయ, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధురాలు రామన్న ప్రథమ వర్ధంతి

**మోత్కూరు, ప్రభాతవార్త :**
మోత్కూరు మండలం పుష్పక్ట గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధురాలు నేర్లకంటి రామక్క ప్రథమ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల పార్టీ కార్యదర్శి అన్నెపు వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు జోహార్లు అర్పించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ .. నిజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో రామక్క భర్త నర్సయ్యతో పాటు ఇదే గ్రామానికి చెందిన మెరుగు గండయ్య, పిచ్చయ్య పిలుపు మేరకు దొరలకు, భూ స్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాడిన త్వరిత నేర్లకంటి రామక్కను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పైళ్ళ యాదిరెడ్డి, వైస్ ఎంపీపీ పువ్వలక్ష్మి, సీపీయం పార్టీ మండల నాయకులు రాంరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు పువ్వక నర్సింహా, సీపీఐ మండల నాయకులు బోడ సోమనర్సయ్య, గొలుసుల యాదగిరి, మొగుళ్ళపల్లి తిరుపతిరెడ్డి, పులకరం మల్లేష్, పొల్లకు అంతయ్య, చేపెళ్ళి మల్లయ్య, ఎం.డీ అబ్బాస్‌వలి, నేర్లకంటి రామక్క కుమారుడు నేర్లకంటి సత్తయ్య, వారి కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొని రామక్కకు జోహార్లు అర్పించారు.

# బ్రహ్మోత్సవాలకు విరాళం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



మునుగోడు నియోజకవర్గంలోని గుజ్జ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు తన వంతుగా రూ.50,116/- లను నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అందజేశారు. శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గుజ్జ గ్రామస్తులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకుని బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించగా ఆయన ఏర్పాట్లకు తన వంతు సహకారాన్ని అందజేశారు.

# ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*
సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నార్కట్‌పల్లి, అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గుర్తించిన డయాబెటిక్ బిపి వ్యాధి గ్రస్తులకు ఎన్సిడి కిట్లను మండల పరిషత కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. తెలంగాణలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనేక రకాల ఉపయోగపడే వివిధ ఆరోగ్య కిట్లను అందజేస్తున్నారని అన్నారు. పుట్టిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కోసం కేసీఆర్ కిట్ వంటివి అందించిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. మండలంలో డయాబెటిక్ మరియు బిపి వ్యాధి గ్రస్తులు అవసరమైన పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయించుకుని వైద్యుల సలహాపై మందులను కూడా ఉచితంగా పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు,



ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు శేఖర్ రెడ్డి, దొండ సౌమ్య రమేష్, ఎంపిడిఒ యాదగిరి, వైద్యులు సారా సుల్తానా, శ్రీనివాస్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత కేసీఆర్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని కృషి చేసి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా అధికారంలోకి వచ్చి దేశాభివృద్ధికి మరిన్ని మంచి పథకాలను చేపట్టాలని ఆకాంక్షించారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్. శుక్రవారం బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మొక్కలు నాటి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పట్టణానికి చెందిన సయ్యద్ జానీ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కును అందజేసి మాట్లాడారు. పార్టీ సాధారణ సభ్యత్వం కలిగి ఉండడంతో వారికి పార్టీ ప్రమాద భీమా వర్తిస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా కార్యకర్తలకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. మృతుని తండ్రి సయ్యద్ హుస్సేన్‌కు 2లక్షల ప్రమాద భీమా చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు సిద్ధమైన ఆలయాలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని శివాలయాలు ఉత్సవశోభతో మెరిసిపోతున్నాయి. మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం, గోపలాయిపల్లి హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం, వివిధ గ్రామాలలోని శివాలయాలు, మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో, పాత బావి వద్ద గల శివాలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి , లింగోద్భవ అభిషేకములకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు.

# ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు జినుకల కార్తిక్ నివాసంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అనంతరం కార్తిక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిపిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయానికి డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

**తుంగతుర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తడకమల్ల రవికుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ మేరకు శుక్రవారం బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్‌లకు బహుమతిగా అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటం కార్యాలయంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, తుంగతుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి నీటిని అందిస్తాం

## రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించండి
## -రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల ఆయిల్‌ఫాం సాగుచేయాలనేదే కేసిఆర్ ధ్యేయం
## -రాష్ట్ర బడ్జెట్‌లో ఆయిల్‌ఫెడ్‌కు రూ.1000 కోట్లనిధులుకేటాయింపు



మోత్కూరు ప్రభాతవార్త :

యాదాద్రి భువనరిగి భస్వాపురం ప్రాజెక్టు గునాదిగాని కాలువకు అనుసంధానం చేసి రైతులకు సాగునీరు అందిస్తామని, రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫాం మొక్కలను సీఎం కేసిఆర్ 69వ పుట్టినరోజు సందర్భంగా రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ .. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని



భస్వాపురం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపామని, బస్వాపురం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని గునాదిగాని కాలువలకు అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో నీటిని అందిస్తామని ఆయన అన్నారు. సాగునీటితో వరి, పత్తి పంటనే కాకుండా రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించి అధిక లాభాలను పొందాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్‌ఫాం సాగుకు 23 జిల్లాలకు అనుమతి ఇచ్చిందని, యాదాద్రి సిద్ధిపేట జిల్లాలకు అనుమతిని ఇవ్వకపోతే హరీష్‌రావు ప్రొద్భలంతో అనుమతులు పొంది ఆయిల్‌ఫాం నర్సరీలను నిర్వహిస్తున్నామని, తద్వారా రైతులు బాగా లాభపొందే అవకాశం ఉందని రైతులు ఆయిల్‌ఫాం సాగును కొనసాగించాలని కోరారు. దేశంలో వంట నూనెల కొరత తీవ్రంగా ఉన్నందునన, తెలంగాణలో 20 లక్షల ఎకరాల ఆయిల్‌ఫాం సాగు చేయాలని కేసిఆర్ దృష్టి సారించారని, అందుకు అనుగుణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 25 వేల ఎకరాలు ఆయిల్‌ఫాం సాగును కొనసాగిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో ఆయిల్‌ఫాం కంపెనీని నిర్వహించుటకు 150 ఎకరాల భూమిని ఆయిల్‌ఫెడ్‌కు అప్పగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రోద్భలంతో తెలంగాణ జిల్లాలో ఆయిల్‌ఫాం సాగును తీసుకువచ్చామని ఆయన తెలిపారు. ఆయిల్‌ఫాం సాగుతో రైతులు అధిక లాభాలు గడిస్తారని, రైతు కుటుంబం నుండి వచ్చిన కేసిఆర్ గ్రహించి రాష్ట్ర బడ్జెట్‌లో ఆయిల్‌ఫెడ్‌కు రూ.1000 కోట్ల నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ఆయిల్‌ఫాం సాగును తీసుకురాకుండా ఆంధ్ర పాలకులు అడ్డుకున్నారని, కానీ ముఖ్యమంత్రి కేసిఆర్ అవరోధాలు అధిరోహించి ఆయిల్‌ఫాం సాగుకు రైతులకు ఊతం పోస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ ఎం.డీ సురేందర్, జీఎం సుధాకర్, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోత్కూరు అడ్డగూడూరు జడ్పీటీసీలు గోరిపెల్లి శారద సంతోష్‌రెడ్డి, జ్యోతి అయోధ్య, మోత్కూరు అడ్డగూడూరు ఎంపీపీలు రాచ్చ కల్పన, దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొన్నెబోయిన రమేష్, మోత్కూరు, అడ్డగూడూరు పీఏసీఎస్ చైర్మన్‌లు కంచర్ల అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ మండల కమిటీ కన్వీనర్‌లు కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఆర్టికల్చర్ అధికారి అన్నపూర్ణ, ఏడీఏ వెంకటేశ్వర్లు, ఏవీ స్వప్న, పాలడుగు దత్తబూడెం దత్తప్పగూడెం సర్పంచ్‌లు యాదగిరి, వెలుగు శోభ, స్థానిక ఎంపీటీసీ లక్ష్మణాచారి, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు సాజదలి, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో సురేందర్‌రెడ్డి, షేక్ అహ్మాద్, మోత్కూరు, అడ్డగూడూరు మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అదికారులు, ఆర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు. .

# బిజెపిని గద్దె దించే లక్ష్యంతో పనిచేస్తాం ,

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులను సమీకరించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే లక్ష్యంతో పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల సంస్థలపై, వ్యక్తులపై ఈడీ, సిబిఐ దాడులు జరుగుతున్నాయి తప్ప ప్రధాన మంత్రి మోదీ అనుచరుడైన అదానీ, అతని సంస్థలపై దాడులు లేవా అని ప్రశ్నించారు. దేశంలో రోజు రోజుకు బిజెపి నియంతృత్వ విధానాలు పెరిగిపోతున్నాయని అందులో భాగంగానే మీడియా సంస్థలపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వ్యతిరేక శక్తులను ఏకం చేసి పోరాటాలకు సన్నద్ధమవుతామన్నారు. అందులో భాగంగానే బిఆర్ఎస్‌తో రానున్న ఎన్నికల్లో పొత్తులు ఉంటాయన్నారు. ఇంత వరకు సిపిఎం, బిఆర్ఎస్‌ల మధ్య సీట్ల పొత్తు విషయంలో చర్చలు జరగలేదన్నారు. మీడియాలో వచ్చిన వార్తలు ఊహాజనితమన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు మోదీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేరలేదని విమర్శించారు. దేశంలో మతతత్వ దాడులు పెరిగాయని, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా మోదీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. మార్చి 15 నుండి 30 వరకు కేంద్ర ప్రభుత్వ విధి విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జాతాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగం, ఉదయ



సముద్రం ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సాగర్ ఎడమ కాలువ లిఫ్టుల పనులను పూర్తి చేసి వెంటనే ఆపరేటర్‌ను నియమించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, కందాల ప్రమీల, సలీం పాల్గొన్నారు.

# నేడు మల్లయ్య గట్టు జాతర ప్రారంభం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ జలాశయంలోని ఏలేశ్వరం గట్టులో ఉన్నటు వంటి కాత్యాయని సమేత మల్లికార్జున స్వామి క్షేత్రంలో శివరా త్రి పర్వదినం రోజున జాతర జరగనుంది. ఇందుకు సంబందించిన ఏర్పాట్లన్నీ ముమ్మరంగా జరుగుతున్నాయని ఏలేశ్వరం గట్టు పూర్వ వైభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు చంద్రవంక చినరామస్వామి తెలిపారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన క్షేత్ర విశిష్టత: ఈ క్షేత్రములో నూట ఒక్క గుడి కోటి ఒక్క శిలలు, వెయ్యి కవ్వములు ఆడినట్లు మన పెద్దలు చెబుతున్నారు ఈ క్షేత్రం అప్పటిలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందినది. శివరాత్రి పర్వదినం నుండి పదకొండ రోజులు మహోత్సవములు జరిగేవి. ఈ మల్లయ్య గట్టు క్షేత్రంపైన మల్లికార్జునస్వామి ఆలయం, కాత్యాయని దేవి ఆలయం, మాధవ స్వామి, ఆంజనేయ స్వామి, వీరభద్రుడు, వినాయకుడు కొలువుతీరి ఉన్నారు. ఇక్కడ మనకు దర్శనం ఇచ్చే కాత్యాయని అమ్మవారు ఇసుక రేణువుతో చేయబడినది. ఇదే విగ్రహం దక్షిణ భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలో కూడ దర్శనమిస్తుంది. ఈ ఏలేశ్వరం జలాశయంలో మునిగిపోగా మనకు కనిపించే మిగతాభాగం నంది ఆకారంలో దర్శన మిస్తుంది. ఏలేశ్వరం గట్టుకు లాంచ్‌ను భక్తుల యాంత్రికులు కోసం నిర్వహిస్తున్నాం:

ఫిబ్రవరి 18 ఉదయం 6గంటలకు నాగార్జునసాగర్ కాలనీ విజయ్ విహార్ లాంచ్ స్టేషన్ నుండి నది మధ్యలో ఉన్న ఏలేశ్వరం గట్టుకు లాంచ్ భక్తుల యాత్రికుల కోసం నిర్వహిస్తున్నారు. పెద్దలకు 200రూపాయలు, పిల్లలకు 150రూపాయలు టిక్కెట్ ధర ఉన్నట్లు లాంచ్ స్టేషన్ మేనేజర్ తెలిపారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు మాత్రమే ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి లాంచ్ గట్టుకు వెళ్లుతున్నట్లు వివరించారు. అధునాతనమైనటు వంటి భక్తులకు సౌకరా ర్యధం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# కెసిఆర్ జన్మదినం సందర్బంగా....

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఛాయా సోమేశ్వరాలయంలో అర్చక సంఘం ఆధ్వర్యంలో మృత్యుంజయ, ఆయుష్య హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎంపి లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రబాకర్‌రెడ్డి, భాస ర్కరావు, పలు కార్పోరేషన్ల చైర్మన్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గట్ల అనంతరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 800 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్‌ను పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా మార్చారన్నారు. ఉద్యమ సందర్భంగా చెప్పిన వాటికి మేనిఫెస్టోలో చెప్పిన వాటికి మించి కెసిఆర్ చేస్తున్నారన్నారు. కెసిఆర్ సీఎం అయిన కొత్తలో ఆయన అనుభవంపై కొంత సందేహముండేదని అందరి అంచనాలకు భిన్నంగా నేడు రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. ఆకలి సూచీలో దేశంలో వెనుకబడి ఉంటే నేడు తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వివరించారు. దేశానికే కొత్త నమూనాను చూపించారన్నారు.